ప్రజాశక్తి

Vol. 2, no. 19

(May. 19, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 19

(May. 19, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-2-0
PRAJASAKTI
Regd. No. M. 4486

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంఠంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చల్లపల్లి వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీలో
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 19-5-43 బెజవాడ | సంచిక 19

ప్రజలకు

అన్నమిడటానికి అరాజకం ఆపడానికి

ఆహార కమిటీల కృషి

"ప్రజా ఐక్యతను నిర్మించితే ఆహారసమస్య ఎలా పరిష్కారమవుతుంది? నిరంకుశ ప్రభుత్వం [illegible] ఆకలిగొన్న ప్రజలకు అన్నమిడలేని మనం దోపిళ్ళను ఎలా ఆపగలుగుతాము? [illegible] సాధ్యమయేపని గాదు. అంతా అగమ్యగోచరంగా వుంది!!" అని అనేకమంది దేశభక్తులు [illegible] వెల్లడిచేస్తున్నారు. కాని, వివిధ రాష్ట్రాలలో ప్రజలంతా కలిసి పనిచేసి, విజయాలను ఎలా సాధించుతున్నారో క్రింద తెలుపబడింది. ప్రజా సమీకరణ, ప్రజా ఐకమత్యం ఎంత కార్యాన్నైనా సాధించగలదని యీ ఉదాహరణలు పై సందేహాలను తొలగించుతాయి. దేశభక్తులకు ప్రజాబలంపై విశ్వాసాన్ని కలుగజేసి కార్యరంగంలోకి ఉరికే ఉత్సాహాన్ని కలిగించుతాయి.

★

ఉత్తర మలబారులోని చిరక్కాల్ తాలూకాలో రైతు ఉద్యమం బలంగావుంది. నేడు బళ్ళారి సెంట్రల్ జైలులో యావజ్జీవ శిక్ష అనుభవించుతున్న కామ్రేడ్ ఎ. కె. గోపాలన్ జన్మస్థానమదే. ఈతాలూకాలో ప్రజా ఐక్యతను నిర్మించింది. ఆహారసమస్యను పరిష్కరించడానికి ఎలా కృషిజరుగుతోందో చూదాం: పయ్యన్నూర్, చెరుకున్ను, మొరాజా, పానిశేరి, కల్య[illegible] గ్రామాల ఆహారకమిటీలలో అన్నివర్గాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. గ్రామ అవసరాల లెక్కలు తీసికొని, ప్రభుత్వాన్ని వస్తువుల [illegible] జమీందారుల్ని ధాన్యాన్ని న్యాయమైన ధరలకు తీరుకు అమ్మమనీ, ఒత్తిడి చేస్తున్నారు. [illegible] ఫిర్కాలో అప్పుకుట్టి నాయర్ ఒక పెద్ద [illegible]. అతడు రూపాయకు 4 శేర్ల చొప్పున 15 [illegible] శేర్ల బియ్యం అమ్మడానికి అంగీకరించాడు. ఇలాగే అనేకమంది జమీందార్లను, వర్తకులను ఆహార కమిటీలు కలసికొని, ప్రజలకు ధాన్యం [illegible] చేయ గలిగాయి. ముల్లక్కాడి ఫిర్కాలో రేషన్ కార్డులప్రకారం ఆహారకమిటీ ప్రజలకు బియ్యం పంచుతోంది.

100 కి 6¼ మాత్రం లాభం!

ఆహార కమిటీలు ప్రభుత్వంచే వర్తకులకు బియ్యం సప్లయి చేయునట్లు చేసాయి. పానిసేరిలో యీవిధంగా 40 బస్తాల బియ్యం సంపాదించారు. రేషనింగు పద్ధతిని పంపకం జరుగుతోంది.

కొలిపల్లూరు ఆహారకమిటీ ఆహార పదార్థాలను సంపాదించి, వర్తకులచే అమ్మించుతోంది. వర్తకులు నూటికి 6¼ చొప్పున మాత్రం లాభంతో అమ్మడానికి అంగీకరించి, 426 కుటుంబాలకు సప్లయి చేస్తున్నారు. [illegible], చెంబిడలో గ్రామ ఆహార కమిటీలు [illegible]దారుని కలసికొని 17 పంచుల సరుకును వర్తకులకు యిప్పించారు. వర్తకులు పంచే అధికారాన్ని ఆహారకమిటీలకు ఒప్పగించారు.

మంగాల్ గ్రామ ప్రజలు, పిల్లలు 400 మంది ఊరేగింపుతో వర్తకులవద్దకు [illegible] పెట్టారు. సరుకును విడుదలచేసి ప్రజలకు యివ్వమని కోరారు. స్వాతంత్ర్యంమంచి సరుకును ఇప్పించడానికి ప్రజలందరం కలసి పనిచేదామని నచ్చచెప్పారు. ఆఖరుకు వర్తకులు అంగీకరించి, సరకును ప్రజలకు అమ్మారు. కున్హప్ప అనే షాహుకారు సరుకును రహస్యంగా దాచాడు, ప్రజలు అతనివద్దకెళ్ళి, యితరవర్తకుల సాయంతో అతనిచేత సరుకును విడుదల చేయించారు.

రాజకీయ పార్టీల ఐక్యత

కొత్తయం తాలూకాలో 30 గ్రామాలలో ఆహార కమిటీలు ఏర్పడి పనిచేస్తున్నాయి. వీటిలో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు, ముస్లింలీగర్లు కలసి పనిచేస్తున్నారు. పినార్య అనే గ్రామంలో ఒక వర్తకుడు బియ్యం, కిరోసిన్, పంచదార, ప్రజలకు అమ్మకుండా దాచాడు. ఆహారకమిటీగ్రామమునసబు పైన ఒత్తిడిజేసి, లెక్కలు తనిఖీచేయించింది. 52 పౌన్లు పంచదార హజాముకు అయింది. ఏనాడికిరిందనే చనిపోయిన ఒకపకి అమ్మినట్లు ఒక దొంగపద్దు పట్టుపడింది. వర్తకుడు ఆహారకమిటీ చెప్పినట్లు పని చేయడానికి ఒప్పుకున్నాడు. దానితో అతని త్రైసెన్సు రద్దుచేయాలనే ఆందోళన ఉపసంహరించుకోబడింది.

ప్రభుత్వ విధానం

బీహారులో చాలాప్రాంతాలకు కరువు వ్యాపించింది. మాంఘీర్, భాగల్‌పూర్, సంతాల్, జిల్లాలలో దొంగతనాలు, దోపిడీలు హెచ్చాయి. ఇవి విప్లవ కార్యాలని కాంగ్రెసు సోషలిస్టులు చంక లెగురవేస్తున్నారు. ప్రభుత్వం వీటిని ఆపడానికి ఆహారకమిటీలతో సహకారంజేసి ప్రజలకు ఆహారం అందజేయడానికిబదులు, నిర్బంధవిధానంపై ఆధారపడుతోంది. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ నాయకత్వంక్రింద, 600 మంది బంది పోటుదార్లు ఒక్క బాంకా డివిజన్‌లోనే పట్టుకోబడ్డారనీ, ఇద్దరు కాల్చబడ్డారనీ, వార్త పత్రికలలో ప్రకటించబడింది.

అధికారులు బియ్యం ఖరీదు మణుగు 1కి 8 రూపాయలనుంచి 9 రూపాయలలోపు వుండాలని కంట్రోలు చేసారు. కాని, పెద్దవర్తకులు సరుకునుదాచుటచే ఇది అసలు జరుగక, నిరుపయోగమయింది. కంట్రోలు ధర 11 రూపాయలకు పెంచబడింది. అయినా, బియ్యం కంట్రోలు ధరకు దొరకడంలేదు. దొంగ మార్కెటులో మణుగు 16–20 రూపాయలచొప్పున అమ్మబడుతోంది.

తిండిదొంగలు, పంచమాంగదళం ప్రజలలో భీతిని వ్యాపింపజేస్తున్నారు. తిండిదొంగలు తమకు రైతులు ధాన్యం అమ్మివేయవలసిందనీ, లేనిచో ప్రభుత్వంస్వాధీనంచేసికొంటుందనీ (కమాండీర్) బెదిరించుచున్నారు. పంచమాంగదళం, రైతులు ధాన్యం అమ్మనే వద్దని ప్రచారం చేస్తున్నారు. ఈరెండురకాల ప్రచారం బీద ప్రజలకు తిండి దొరకకుండా చేస్తోంది. అందుచే దోపిళ్ళకు దారి తీస్తోంది. దీనికి కారణం కాంగ్రెసే అంటూ ప్రభుత్వం సైనిక బల ప్రదర్శనాలు జరిపి, సంతృప్తి పడుతోంది. తిండిదొంగలయిన వర్తకులు కంట్రోలు ఉపసంహరించుకొందుతుందనే ఆశతో ఆహారపదార్థాలను దాస్తున్నారు.

ఐకమత్యమే విజయసాధనం

కాని అనేకపట్టణాలలోనూ, జిల్లాలలోనూ ఆహారకమిటీలు ఏర్పడి, ప్రస్తుత ప్రమాదాన్ని ఎదుర్కొనగల ఒకే ఒక పద్ధతిని చూపుతున్నాయి. దోపిడీలు ప్రజలకు ఆహారసమస్యను తీర్చవనీ, అరాజకానికి, ప్రభుత్వ నిర్బంధాలకు మాత్రమే దారి తీస్తాయనీ, తెలుపుతున్నాయి. ధరల కంట్రోలు విషయంలో ప్రభుత్వానికి సాయపడుతున్నాయి ప్రజలకు కంట్రోలుఅవసరాన్ని నచ్చచెబుతున్నాయి. తిండిదొంగలయిన పెద్ద షాహుకార్లు దాచిన సరుకును విడుదల చేయించాలనీ, చిన్న వర్తకునికి జీవనోపాధి కల్పించాలనీ, ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ఐక్యత ద్వారా ప్రజలు ఎలా ఆహారాన్ని సంపాదించగలరో ఆచరణద్వారా ఈ కమిటీలు చూపుతున్నాయి.

(1) గయ సబ్‌కలెక్టరు 6 చౌకడిపోలు తెరవడానికి అంగీకరించాడు. 200 మణుగుల బియ్యం సప్లయి చేస్తున్నాడు. ప్రతిడిపోదగ్గిర ఆహారకమిటీ సభ్యులు నిలబడి, పంపకం న్యాయంగా జరుగునట్లు చూడడానికి అతడు అంగీకరించాడు.

(2) పాట్నాలో నేడు 150 దుకాణాలలో కంట్రోలు ధరలకు ఆహారపదార్థాలు అమ్మబడుతున్నాయి. 20 పేటలలో ఆహారకమిటీలు, 350 వాలంటీర్లు పనిచేస్తున్నారు.

(3) మాంఘీర్ జిల్లాలో ఆహారకమిటీల క్రింద 400 మంది వాలంటీర్లు పనిచేస్తున్నారు.

(4) ఆహారకమిటీలలో కాంగ్రెసువాదులు, ముస్లింలీగ్, కమ్యూనిస్టులే గాక వర్తకులు వగైరా యితరులు కూడ కలసి పనిచేస్తున్నారు ప్రజల యిబ్బందులను తీర్చడానికి, ఆహారం అందచేయడానికి, దోపిడీలు రాకుండా చేయడానికి యివెంతో కృషి చేస్తున్నాయి.

ఆహారపదార్థాల అధికోత్పత్తి

బెంగాల్‌రాష్ట్రంలో జెస్సోర్ జిల్లా ఆహార కాన్ఫరెన్సు, అధికంగా ఆహారాన్ని ఉత్పత్తిచేస్తేగాని ఆహార సమస్య పూర్తిగా పరిష్కారం కాదని తీర్మానించింది. అంతేగాక, 20 వేల బీఘాల బంజరుభూమిని (బీఘా అనగా సుమారు 2/3 ఎకరం) వెంటనే సాగుకుతీసుకు రావడానికిప్లానులుకూడా వేసింది ఈ తీర్మానం జిల్లాకలెక్టరుకు పంపి, బంజరుభూమినిసాగుకు యివ్వమని కోరింది. కలెక్టరు ప్రభుత్వానికి వ్రాసి, డబ్బు గ్రాంటుకు ప్రయత్నించుతాననీ, తానే మీ వాగ్దానం చేయలేననీ, చెప్పాడు.

కాని, కమ్యూనిస్టులు పూరుకోలేదు. తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తూ, ఇతరపార్టీల సహా[illegible] సాధించుతున్నారు. చంగ్రా జమీందారీలో ఒక [illegible] కలసికొని, అతనిక్రిందవున్న బంజరుభూమిని సాగుకు యివ్వమని కోరారు. అతడు తనసంతు భూమిని [illegible] డానికి అంగీకరించాడు. దేశభక్తితో కూడిన [illegible] ఉదాహరణను చూపించి, కామ్రేడ్సు యితర [illegible] మూలను బంజరు భూములనుసాగుకు యిప్పించ[illegible] తున్నారు. ఈవిధంగా హెచ్చు బంజరుభూమిని సాగు చేసి వంగ భూమిని కరువునుంచి, శత్రువు[illegible] రక్షించగలుగుతున్నారు

జమీందార్ల సహకారమెలా?

ఖుల్నాజిల్లాలో భూమి నూటికి 50 వంతులు బురద నేలగా వుంటుంది. రైతులలో సగంమందికి భూమి లేదు. ప్రభుత్వం యీ బురదనేలను సాగుకు తేవడానికి 6-7 కోట్ల రూపాయిలు ఖర్చవుతుందని అంచనా మాత్రం వేసింది. కాని ఎక్కువ ఆహారం పండించే నిమిత్తం యీ భూమిని వెంటనే సాగుచేయుడానికి ఏమీ చేయులేదు.

ప్రభుత్వం మెదలక కూర్చుంటే, రైతులు [illegible] కూర్చోలేదు రైతుసంఘాలను [illegible] కొన్నారు. వారు ఉద్యోగులదగ్గరకు వెళ్ళి, అప్పులను వాయిదా యివ్వవలసిందని, కొత్తసాగుకు విత్తనాలు సప్లయి చేయమనీ, అప్పు యిప్పించమనీ, అడిగారు, జమీందారులను సాగుచేసేందుకు భూమిని యివ్వమనీ, అధికపంటలను పండించడానికి తమతో సహకారం చేయమనీ, కోరారు. కాని ప్రభుత్వాన్నీ, జమీందారులనూ అడుగుటతోనే వారు సంతృప్తి పడలేదు. తమంతట తామే చేయగలచోటల్లా ఎక్కువ భూమిని సాగు చేయ బూనుకున్నారు. ఐదుమైళ్ళ పొడుగున కరకట్టను వోసి మురుగురాకుండా ఆపుజేసారు. 7000 బీఘాల భూమిని కొత్తగా సాగులోకి తీసుకువచ్చారు. వారి అంచనా ప్రకారం దానిలో 50,000 మణుగుల ధాన్యం అధికంగా పండుతుంది.

చిన్నామాల్ అనే గ్రామంలో 2 మైళ్ళ కట్ట వోశారు. వెయ్యిబీఘాల భూమి సాగులోకి వచ్చింది. 5500 మణుగుల ధాన్యం పండుతుందని అంచనా వేయబడింది. లాల్‌చాంద్‌పూర్ గ్రామంలో 150 బీఘాల భూమి సాగులోకి తేబడింది. 1100 మణుగుల పంట అంచనా వేయబడింది. సోద్నాగ్రామంలో 2000 బీఘాలభూమి సాగుచేయబడింది. 16000 మణుగుల ధాన్యం అంచనా వేయబడింది. ఈ గ్రామంలో జమీందారులు 25 బీఘాల బంజరుభూమిని రైతుసంఘాల ద్వారా రైతులకు యిచ్చారు.

కాటిపరా గ్రామంలో జమీందార్లు మైలున్నర కట్టకు ఖర్చును భరించారు అతిలియా గ్రామంలో జమీందారులు 200 బీఘాల బంజరుభూమిని సాగుకు యిచ్చారు. రైతులు యిదంతా దేశక్షేమం నిమిత్తం చేస్తున్నారనే సంగతిని ఉద్యోగస్తులు కూడ గుర్తించక తప్పింది కాదు. అప్పుల వసూళ్ళను వాయిదా వేయడానికి వారంగీకరించారు. ఈ విధంగా ఖుల్నాజిల్లా రైతులు ఎక్కువ పంటలు పండించడంలో చొరవతీసి కొని, విజయాన్నుంచి విజయానికి సాగిపోతున్నారు. దీక్ష, ఐకమత్యం వుంటే ప్రతిచోట ప్రజలు తమ కర్తవ్యాలను నెరవేర్చగలరు. నెరవేర్చి తీరుతారు,

ప్రజాశక్తి

బుధవారం 19-5-1943

ప్రభుత్వ ధాన్యకమాండీరింగ్ పద్ధతిలోని అవకతవకలు

ఆంధ్రదేశంలో ఆహారసమస్య నానాటికి తీవ్రమౌతోంది. అనేక జిల్లాలలో కరువువల్ల లక్షలాదిజనం తిండికి మొగంవాచి, అలో లక్ష్మణాయని అంగలారుస్తున్నారు. ఇటు, బాగా పంటలు పండినసన్న డెల్టా జిల్లాలలోకూడా నేడు ఇటువంటి పరిస్థితులే ఏర్పడుతున్నాయి. ఇప్పటికే పండిన పంటలో 3/4 వంతు అయిపోయిందని, 4,70,000 పుట్ల ధాన్యం మార్చి నెలాఖరుకే ఇతరప్రాంతాలకు ఎగుమతి చేయబడిందని, తెలుస్తున్నది. అందువల్ల కలిగేఫలితాలేమిటి? ఇప్పుడున్న ధాన్యం మరొక 3 నెలలకు సరిపోగలదు. ఆటువిమ్మట: రాయలసీమ పరిస్థితులే డెల్టా జిల్లాలలో కూడా ఏర్పడగలవు.

ఇటువంటి పరిస్థితులను నివారించటానికి, ఆహార సమస్యను పరిష్కరించటానికి మార్చి నెలలో జరిగిన ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభ ఒక కార్యక్రమాన్ని ఇచ్చింది. వంద తీర్మానంలో ఈ విధంగా స్పష్టంగా తెల్పబడింది:

1. అన్ని జీవితావసర వస్తువులయొక్క- ధాన్యంతోసహా- ధరలను కంట్రోలు చేయాలి. ఇతర వస్తువుల ధరల పెంపుదలను బట్టి ధాన్యం ధరలు నిర్ణయించాలి.

2. షాహుకార్ల వద్దనున్న రహస్యపు స్టాకులను పట్టుకొని మార్కెట్టుకు తెప్పించాలి.

3. ధాన్యం, తదితర జీవితావసర వస్తువులు, బహిరంగపు గిడ్డంగులలో నిల్వచేసి, ఆహారకమిటీల అజమాయిషీలో వుంచాలి.

4. రేషనింగును అమలులో పెట్టాలి.

రైతులు చేయవలసిన కర్తవ్యాలు ఈ విధంగా వివరించబడ్డాయి:

(1) కుటుంబానికి, జీతగాళ్ళకూ, వ్యవసాయపు ఖర్చులకూ, సరిపడ ధాన్యాన్ని నిల్వ వుంచాలి.

(2) గ్రామానికి సరిపడ ధాన్యాన్ని గ్రామంలోనే వుండునట్లు చూడాలి.

(3) కొరత ఏర్పడుకాలంలో ఉపయోగపడుటకై ధాన్యపు పందుము, కొవిగాని, విరాళాల రూపంగాగాని, వసూలుచేయాలి.

(4) ఆహార కమిటీలనూ, ప్రజారక్షణ దళాలను ఏర్పర్చి, గ్రామంలో ఆహారసమస్యపై పనిచేయుటకు పూనుకోవాలి.

(5) గ్రామానికి కావలసిన అవుసరాలకుగాను అన్ని లెక్కలనూ తయారుచేయాలి.

(6) గ్రామ అవుసరాలకన్న ఎక్కువగా వున్న ధాన్యాన్ని ఆహారకమిటీలద్వారా ప్రభుత్వానికి అమ్మి, కొరత ప్రదేశాలకు ఎగుమతి చేయించాలి.

ఈ మార్గాన పనిచేస్తే ఆహారసమస్యను పరిష్కరించగలిగేవారం; దేశంలో ఆహారసమస్యవల్ల కలుగబోయే అవాంతరాలను కలుగకుండా చేయగలిగేవారం; ప్రజాఐక్యతను సమకూర్చగలిగేవారం.

కాని ప్రభుత్వం రాష్ట్రమంతటా రేషనింగును అమలులోపెట్టలేదు. ప్లానుప్రకారం సప్లయిచేయటంలేదు. షాహుకార్లరహస్యపు స్టాకులను వశపర్చుకోలేదు రహస్య వ్యాపారాన్ని, దొంగ మార్కెట్లను అరికట్టలేదు. పై పెచ్చు దాస్యం కామందులు అధికార్లు రైతులనుండి ధాన్యాన్ని బలవంతంగా వశపర్చుకొన ప్రారంభించారు.

కృష్ణాజిల్లాలో అనేక ప్రాంతాలలో ధాన్యపు వ్యాపారం జేయువారినుండియేగాక, సామాన్య రైతులనుండి కూడా ధాన్యం వశపర్చుకోబడ్డట్లు వార్తలు వచ్చాయి. మిల్లు షాహుకార్లు చూపించిన రైతులనుండి వశపర్చుకుంటున్నారు కాని, ఈ మిల్లుల రహస్యపు గిడ్డంగులలో వున్న వేలకొలది పుట్ల ధాన్యాన్ని ముట్టుకొనుటే లేదు. స్వాధీనపర్చుకున్నపుడు ఆప్రాంతం ధాన్యం మిగులువున్న ప్రాంతమా, లేక కొరత ప్రాంతమా, అని విచక్షణ చేయటంలేదు. రైతులకు, వారికుటుంబపోషణకు, వ్యవసాయ ఖర్చులకూ, ధాన్యం మిగల్చటంలేదు. అథవా, మామూలుగా షాహుకార్లు ఇచ్చే ధరలైనా ఇచ్చుటలేదు. ఉదాహరణకు కైకలూరు తాలూకా గోపవరం గ్రామం తీసుకుందాము. కైకలూరు తాలూకా మొత్తంగా కొరతప్రాంతం. సాధారణంగా కొల్లేటి ముంపులవల్ల పంటనష్టమౌతూవుంటుంది. గోపవరం గ్రామంపై అనేకగ్రామాలు ఆధారపడివున్నాయి. రైతులుకూడా ధాన్యంఏమీ దాచలేదు. మామూలుగా మార్కెట్టుకు అమ్ముతూనేవున్నారు. ఎవరూ వ్యాపారానికై ధాన్యాన్నికొని నిల్వచేయలేదు. అయినా పిటిని వేలిసి ధాన్యపు కొనుగోలు అధికారి గమనించలేదు. ఈ గ్రామంనుండి సుమారు 4000 బస్తాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందువల్ల, ఆ గ్రామంపై ఆధారపడిన ఇతరగ్రామాలను వదలినా, గోపవరంగ్రామానికే సుమారు 2300 బస్తాల ధాన్యంకొరత ఏర్పడుతోంది. ఎవరినుండి ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారో ఆ రైతులకు ఒక్కగింజను మిగల్చలేదు. మార్కెట్టురేటు రు. 11-12-0 నుండి రు 12-8-0 వరకూ ఉంటే రు. 10-2-0 మాత్రమే ఇచ్చారు.

ఈ విచక్షణారహితమైన రిక్విజిషను పద్ధతియొక్క ఫలితాలేమిటి? బాగా పంటలు పండిన ప్రాంతలలోకూడా, గింజలు లేక, కరువుపరిస్థితు లేర్పడుతాయి. 3 నెలల పిమ్మట, తిండికి బాధపడే పేదప్రజలు, అన్నిటికీ తెగించి, అల్లరులకు పూనుకొంటారు. దేశంలో తిరిగి అరాజక పరిస్థితు లేర్పడుతాయి. జపనుమూకల క్రమక్రమంగా జపాను మన మాతృదేశంపైకి విరుచుకు పడుతూవుంటే, దేశంలో అరాజకం ఏర్పడట, ప్రజలలో ఐక్యత క్షీణించటం, దేశరక్షణకే మోసం. ఆహారసమస్యచే పీడించబడే ప్రజాసామాన్యంలో మనోధైర్యం నశించుతుంది! పరాజయభీతి వ్యాపించుతుంది ప్రజలకూ- ప్రభుత్వానికీ వైమనస్యాలు పెరుగుతాయి. ఈ పరిస్థితులన్నీ జపానుదాడికి మంచి అనుకూలం.

కాబట్టి, మేము ప్రభుత్వాన్ని కోరేదేమంటే. విచక్షణరహితంగా రైతుల ధాన్యాన్ని కమాండీరుచేసి, అరాజక పరిస్థితుల్నికల్పించవద్దు. షాహుకార్ల రహస్యపు గిడ్డంగుల్ని వశపర్చుకోండి. పంటలుమిగిలిన ప్రదేశాలని రూఢిగా నిర్ణయించబడిన ప్రాంతములలో ఆహారకమిటీలద్వారా ధాన్యాన్ని కొనండి. ఆ ప్రాంతపు అవుసరాలకు సరిపోగా, మిగిలిన ధాన్యాన్నే కొనండి. ధాన్యానికి, ఇతర సరుకుల ధరల పెంపకాన్ని అనుసరించి, ధరల నేర్పాటు చేయండి. ప్రతిచోటా జీవితావసర వస్తువుల రేషనింగును అమలు జరపండి. చౌకధరల దుకాణాలను విరివిగా పెట్టండి. ఇందుకు రైతుసంఘాలన్నీ మీకు తోడ్పడగలవు.

ఇకరైతులు చేయవలసిన కర్తవ్యాలివి: వెంటనే ఆహారకమిటీలను, ప్రజారక్షణదళాలను ఏర్పాటుచేయండి. గ్రామ జనాభా లెక్కలను తీసుకొని, ఆ లెక్కల ప్రకారం తాలూకావారీగా, మిగులు ప్రాంతమా? కొరత ప్రాంతమా? అని నిర్ణయించండి. గ్రామసమిష్టిఉపయోగం నిమిత్తంనిల్వ జేసేందుకు ధాన్యపుపందును వసూలుచేయండి. పంటలెక్కువ వున్న ప్రాంతంనుండి ఆహార కమిటీలద్వారా, ప్రభుత్వానికే స్వయంగా అమ్మండి. లాభాపేక్షతో మిగులు ధాన్యాన్ని నిల్వ జేయటం మంచిపద్ధతికాదు. సరియైన ధరలను కోరండి. భయపడిగ్రామఅవుసరాలుగుర్తించకుండా, ధాన్యాన్ని అంతనూ అమ్మటం ఎవ్వరూ చేయవద్దు. షాహుకార్ల రహస్యపు స్టాకులను కనిపెట్టి, స్వాధీనపర్చుకొనుటలో సహాయపడండి.

నండూరి ప్రసాదరావు కార్యదర్శి

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

గమనిక

కామ్రేడ్స్!

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కన్వెన్షన్ బొంబాయిలో మేనెల 23 వ తేదీ నుండి జూన్ 2 వ తేదీవరకు జరుగుతుంది.

ఈ కన్వెన్షనుకు, డెలిగేట్లు, ప్రత్యేకంగా ఆహ్వానింపబడినవారు, తప్ప ఇతరు లెవ్వరూ రావలదని కోరుతున్నాము ఎ దుచేతనంటే.

(1) కన్వెన్షను చూడగోరి వచ్చే వారందరికి సరిపోయే వసతి, సమావేశానికి పెద్దహాలు దొరకవు.

(2) బొంబాయిలో ఆహారపదార్థాల రేషనింగు ప్రవేశ పెట్టబడింది. అందుచే ఎక్కువమందికి ఆహారం సప్లయిచేయడం దుర్లభం.

అదే సమయంలో అఖిలభారత అభ్యుదయ రచయితల మహాసభ (మే 22 వ ది 26 వరకు) కూడ జరుగుతుంది. అభ్యుదయ రచయితల మహాసభకు వస్తే, పార్టీ కన్వెన్షనుకూడ చూడవచ్చుననే కుతూహలం కూడ చాలామందిలో వున్నట్లు తెలుస్తుంది. అందుచే, పై కారణాలవల్ల, అట్టివారినికూడ రావలదని హెచ్చరిస్తున్నాము

సెంట్రల్ కమిటీ

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ.

★

అరెస్టులు - శిక్షలు

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంతాలూకా కమ్యూనిస్టుల సమావేశం మేనెల 8, 9, 10 తేదీల్లో జరిగింది. 8 వ తేదీ ఉదయం పెనుగొండసబ్ ఇన్స్పెక్టరు, రిజర్వుదళంతో వచ్చి కన్వీనర్లను, జిల్లాకమిటీ కార్యదర్శిని, పిలిచి సమావేశం ఆపుజేయవలెననెను. సమావేశము నిషేధించినదికాదనియు, ఆపుజేయమని ఆర్డరు యిస్తే ఆపుజేస్తామనియు, చెప్పగా పోలీసులు వెళ్ళిపోయిరి.

మరల మధ్యాహ్నం 3 గంటలకు స్పెషలుబ్రాంచి ఇన్స్పెక్టరు బర్వి లాల్, పెనుగొండ ఇన్స్పెక్టరు, కానిస్టేబుల్తో వచ్చి. సమావేశంలో నున్న హాజరువున్నానినిచెప్పిరి జిల్లాకార్యదర్శి అయిన కామ్రేడ్ పోలిశెట్టి. రాష్ట్రప్రతినిధి అయిన కామ్రేడ్ టి రామస్వామి అందుకు అంగీకరించలేదు. అంతట హాజరయిన సభ్యులపేర్లను తీసుకవెళ్ళిరి. మధ్యాహ్నం కూడా సి ఐ డి కానిస్టేబుల్ సమావేశంలోకివచ్చి, తనకు డిఫెన్సు రూల్సుక్రింద సమావేశంలోకి రావడానికి అధికారమున్నదని, సభ్యుల పేర్లు తీసుకొనివెళ్ళారు.

సమావేశానికి సభ్యులు, సానుభూతిపరులు కలసి 32 మంది హాజరయారు. 3 దినములు సమావేశం జరిగింది. రాష్ట్రకమిటీ, సెంట్రల్ కమిటీ, తీర్మానాలను చర్చించి, తమ ప్రాంతంలో పనిచేయుటకు కోటాలను తీసుకున్నారు. సమావేశానికి 7 గురు స్త్రీలుకూడా హాజరయారు. ఈ సమావేశం ఫలితంగా సభ్యులలో నూతనోత్సాహం కలిగింది.

అరెస్టులు

పశ్చిమగోదావరిజిల్లా విద్యార్థి సంఘ యాజమాన్యాన జాతీయ రక్షణ ప్రచారకదళం, భీమవరంతాలూకా యొండగండి గ్రామంలో కార్యక్రమం కొనసాగిస్తూంటే. 5-5-43 వ తేదీ రాత్రి పోలీసులు దళాన్ని అరెస్టుచేశారు. దళంలో కామ్రేడ్స్ పి వి. కె శేషావతారం, పి వి. యల్. రమణారావు, సంజీవరావు, యన్. శ్రీరామరావు, బి. హెచ్. సుబ్బరాజు, వంకా సత్యనారాయణగార్లు ఉన్నారు. కామ్రేడ్ శేషావతారం జిల్లా విద్యార్థిసంఘ ఆర్గనైజరు; పి. వి యల్. రమణారావు పాలకొల్లు విద్యార్థిసంఘ కార్యదర్శి. వీరిని 60 సెక్షన్ క్రింద 15 రోజులు రిమాండు యిచ్చి తాడేపల్లిగూడెం సబ్జైల్లోపెట్టారు.

వీరు ఆహార సమస్య, జాతీయనాయకుల విడుదల, దేశరక్షణ మొదలయిన సమస్యల్ని గురించి నాటకాలు-వేషాలు మొదలయినవాటి ద్వారా ప్రచారం చేస్తున్నారు.

4 సంవత్సరాలు కఠినశిక్ష 4 దెబ్బలు

ఆగస్టు ఘటనల సందర్భంలో, భీమవరంలో జరిగిన విధ్వంసకచర్యలకు కామ్రేడ్ గొట్టిముక్కల వెంకట్రామరాజు జిల్లాపార్టీ కమిటీసభ్యుడు కూడా కారకుడని 2 సం॥ కఠినశిక్ష విధించబడింది. మరొక సెక్షను క్రింద విచారించబడి. మే 1 వ తేదీని 4 సం॥ కఠినశిక్ష, 4 దెబ్బలు. విధించబడింది మొదటిశిక్ష-రెండవదానిలో కలిసి అనుభవించాలి. అనగా 4 సంవత్సరాలు జైలులో వుండాలి.

కొత్త ప్రచురణలు

ప్రపంచ కార్మికోద్యమచరిత్ర	0—8—0
కుటుంబం దాని పుట్టుపూర్వోత్తరాలు	0—12—0
టాన్యా	0—6—0
స్త్రీలపాటలు	0—4—0
విమానదాడి - మనకర్తవ్యం	0—8—0
Marxism & Nationality	0—12—0
Planned Economy In U. S. S. R.	0—2—0

★ మంత్రిపదవులకు లీగ్, మహాసభ, నాయకుల పోటీ ★

★ మన రాజకీయాలు

అఖిలభారత ముస్లిం లీగ్ మహాసభలో జిన్నా కాంగ్రెసు-లీగ్ ఐక్యతకై కాంగ్రెసు నాయకుల విడుదల కోసం [illegible] సామ్రాజ్యవాదులు ఎంత [illegible]. జిన్నా, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హిందూ- ముస్లిం ఐక్యతను సూచిస్తూ ఉపన్యాసమివ్వడంతో జిన్నాను [illegible] పెట్టాలని [illegible] సూచనకు ఇండియా మంత్రి అమెరీ యుక్తిగా జవాబిచ్చారు:

"జిన్నా తన ఉపన్యాసంలో ఐక్యతకావాలని ఎంత నొక్కి చెప్పినప్పటికీ, హిందువులచే ఆమోదించబడు స్పష్టమైన ఎట్టి పరిష్కారమార్గాన్నీ అతడు సూచించలేదు." కానే అధికారంలో ఉంటే, కాంగ్రెసు నాయకుల్ని తప్పకుండా జైలులో పెట్టియుండేవాట్టి. అని జిన్నా పలికిన పలుకు అమెరీ [illegible]. [illegible] లీగ్ [illegible] సామ్రాజ్యవాదుల [illegible] గ్రహింపకపోక.

సరిహద్దురాష్ట్రంలో ముస్లింలీగు మంత్రివర్గమా?

ముస్లింలీగు నాయకులు యీ లక్షణ విధానాన్ని ఆధారంగా [illegible] లీగ్ మంత్రివర్గాలను నిర్మిస్తున్నారు. సింధురాష్ట్రంలో హిందూ-ముస్లిం ఐక్యతకై తీవ్రంగా కృషిచేస్తున్న అల్లాబక్ష (ప్రధానమంత్రి) ను డిస్మిసుచేసి, ముస్లింలీగ్ [illegible]. బెంగాల్లో, పంజాబు క్షమంత్రివర్గ నిర్మాణానికి ప్రయత్నించిన వజలుల్హక్ ను [illegible] పెట్టింది. లీగ్ మంత్రివర్గాన్ని [illegible] సరిహద్దురాష్ట్రంలో, యిదే [illegible] జరుగుతున్నారు. అక్కడ కాంగ్రెసు మంత్రివర్గం [illegible] గవర్నరు రాజ్య [illegible] ప్రజాప్రతినిధులే పరిపాలన సాగిస్తున్నారని లోకానికి చూపాలి! కనుకనే [illegible] ముస్లింలీగ్ నాయకుల్ని గవర్నరు పిలిచి, కొత్త మంత్రివర్గానికి పేర్లు సూచించమన్నారు. మేపు 23 వ తారీఖున లీగ్ నాయకుడు [illegible] సూచించబోతున్నారు. సరిహద్దు [illegible] మంత్రివర్గం ఏర్పడితే, ప్రజా ప్రతినిధుల క్రింద 8 రాష్ట్రాలు, ఎడ్వైజర్ల పరిపాలనకింద [illegible] 3 రాష్ట్రాలు, ఉన్నాయని ప్రపంచానికి [illegible].

[illegible] రెండువిషయాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. సామ్రాజ్యవాదులు ప్రజలకు ఎంత [illegible]. ఏదో విధంగా, ఇండియాలో వివిధ [illegible] ప్రజాప్రతినిధులచే పరిపాలింపబడుచున్నట్లు ప్రపంచానికి చూపాలి; రెండోవిషయం: ముస్లింలీగ్ యొక్క తటస్థవిధానం సామ్రాజ్యవాదుల ఎత్తుగడలకెంతైనా సహాయం చేస్తోంది.

హిందూమహాసభ వైఖరి

ఇక హిందూమహాసభ నాయకత్వపువైఖరి ఎలావుందో చూదాం. స్వదేశ సంస్థానాధీశులు హిందువులైనా, మహమ్మదీయులైనా, ప్రజాసామాన్యాన్ని దోచుకోవడంలో ప్రపంచప్రఖ్యాతి గడించారు. కాని, హిందూమహాసభ నాయకులదృష్టిలో హిందూసంస్థానాధీశులు, హిందువుల యెడల మైత్రీ హృదయం గలవారు! ఇండియాప్రభుత్వం చిన్నచిన్న సంస్థానాలను రద్దుచేసేటప్పుడు వాటిని ప్రక్కనున్న ముస్లింసంస్థానాధీశులక్రింద కాకుండా, హిందూ సంస్థానాధీశులక్రింద ఉంచవలసిందని కోరుతూ ఒక తీర్మానం చేశారు. పొరపత్యస్వామ్యానికి సంస్థానాలలో కంటె బ్రిటిష్ ఇండియాలోనే ఎక్కువ అను విషయం అందరికీ తెలియనటువంటివుదు. చిన్న సంస్థానాలను బ్రిటిష్ ఇండియాలోనే కలపవలసిందని ఎందుకు కోరకూడదు? మధ్యయుగాలనాటి నిరంకుశపరిపాలనను బలపరచడంలో హిందూమహాసభ నాయకులు బ్రిటిష్ ప్రభుత్వానికి సహాయం చేస్తున్నారనడానికి ఇంతకంటె ఉదాహరణలెందుకు?

డాక్టరు ఖరేనియామకం

ఆనాడు గాంధీజీ ఉపవాససందర్భంలో రాజీనామా యిచ్చిన ఆనే, మోదీ, సర్కార్లను మళ్ళీ ప్రభుత్వం కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లను నియమించింది. వారిలో డాక్టర్ ఖరే హిందూమహాసభచే సూచింపబడిన 5 గురిలో ఒకడని తెలుస్తోంది దీన్నిబట్టి, హిందూ మహాసభ నాయకులు బ్రిటిష్ ప్రభుత్వంనుండి అధికారాన్ని లాగుకొనే ప్రయత్నాలు చేయకుండా, దానికి చక్కని ఏజంటుల్లుగా తయారయారని చెప్పవచ్చు

డాక్టర్ వరదరాజులునాయుడు ప్రకటన

డాక్టర్ పి వరదరాజులునాయుడు మద్రాసురాష్ట్రంలోని హిందూమహాసభ నాయకులలో ఒకడు మద్రాసులో యితరొక పత్రికా విలేకరితో ఇలా చెప్పాడు:

"హిందువులు మెజారిటీగా వున్న రాష్ట్రంలో ప్రజాప్రతినిధులతో గూడిన జాతీయప్రభుత్వాల్ని ఏర్పడాలి అఖిలభారత హిందూమహాసభ వెంటనే ఎక్కడెక్కడ యిట్టి అవకాశాలున్నాయో పరిశోధించాలి."

ఒకవైపు ముస్లింలీగ్నాయకులు ఎక్కడఅవకాశాలుంటే అక్కడ మంత్రిపదవులలో ప్రవేశిస్తూంటే, మరొకవైపు హిందూమహాసభ నాయకులు తమ కెక్కడ అవకాశాలుంటే అక్కడ మంత్రివర్గాలకు ప్రయత్నిస్తున్నారు. ఉభయులూ అవలంబించే పంథావల్ల బలపడేది బ్రిటిష్ సామ్రాజ్యవాదం. అన్నిరాష్ట్రాలలోనూ ప్రజాప్రభుత్వాలే ఉన్నాయని ప్రపంచానికి ప్రభుత్వం గట్టిగా చాటుకోవచ్చు. కాంగ్రెస్ నాయకులు జైళ్ళలో ఉన్నప్పటికీ యుద్ధ కృషి ప్రజా ప్రతినిధులచేతులలోనే ఉన్నదని లోకాన్ని మోసపుచ్చవచ్చు. ఈవిధంగా, ముస్లింలీగ్- హిందూమహాసభ నాయకులు ఆచరణలో సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తున్నారు. కాంగ్రెసు లేని సంయుక్త మంత్రివర్గాలను స్థాపించడం అంటే అర్థం, సామ్రాజ్యవాదుల వలలో పడడం అన్నమాట. బెంగాల్ ముస్లింలీగ్ మంత్రివర్గం యీవిధంగానే తయారయే సూచనలు కనపడుతున్నాయి.

ముస్లింలీగ్తో రాజీకివచ్చి, ఐక్యతద్వారా జాతీయ ప్రభుత్వాన్ని లాగుకోవాలనే పంథాను బలపరుస్తున్న రాజా మహేశ్వర్దయాల్ (గతసంవత్సరం హిందూ మహాసభకు కార్యదర్శి) మీద మహాసభ నాయకత్వం క్రమశిక్షణచర్యకూడా తీసుకోవడానికిప్రయత్నిస్తోంది

ఐక్యత ఎలా సాధ్యమౌతుంది?

ఈ విధంగా, ముస్లింలీగు, హిందూమహాసభ నాయకులు క్రియారంగంలో సామ్రాజ్యవాదుల కనుకూలమైన పనిచేసిపెడుతూంటే, దూరదృష్టిగల దేశభక్తులు ఏవిధంగా ఐక్యతను సాధించి, జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించుకోవాలో మార్గం చూపుతున్నారు. సంయుక్త పరగణాల ఎం.ఎల్.ఏ., పటిర్ హుసేన్ సరి, యీక్రింది ప్రకటన గావించింది:

"గాంధీజీ తనకు జాబువ్రాస్తే కాంగ్రెసు నాయకులతో రాజీపడ్డానికి జిన్నా సంసిద్ధంగా ఉన్నాడు. కాని గాంధీజీ జైలులో నిర్బంధించబడియున్నాడు. జిన్నా ఈవిధంగా నిరంకుశాధికారవర్గపుచేతులలోనే ముందజవేసేఅవకాశాన్ని విడిచిపెట్టాడు. కాంగ్రెసు నాయకులతో సంబంధం పెట్టుకోవాలంటే, వారి విడుదలకై జిన్నా కృషిచేయాలి. అతడలాగు చేయడంలేదు.... కాని, కాంగ్రెసు-లీగ్ల మధ్య ఐక్యత లేనిదే దేశానికి స్వాతంత్ర్యం లభించదని భారతీయులలో అనేకమంది క్రమంగా గుర్తించడం శుభసూచకం.... ఇండియాను ముక్కలుగా విభజించడం నాక్కూడా యిష్టంలేదు. ఎందువల్లనంటే, కేంద్రంనుండి విడిపోయే రాజ్యాలు బలహీనమవుతాయి. కాని, పాకిస్థాన్ కోర్కె యొక్క మూలం ఏమంటే, ముస్లింజాతుల ప్రజ అందరికీ ఈయవలసిన స్వయంనిర్ణయహక్కు. ఈహక్కును నిరాకరిస్తే, ఐక్యతకు పునాదిలేకుండా పోతుంది. అప్పుడు దేశానికి రాజకీయంగా స్వాతంత్ర్యం రాదు."

కాబట్టి, నేటిపరిస్థితులలో జాతీయ ప్రభుత్వాన్ని లాక్కొని, ఫాసిస్టు ప్రమాదాన్నుండి జయప్రదంగా రక్షించుకోవాలంటే, దేశంలోని అన్ని రాజకీయపార్టీలు కాంగ్రెసు నాయకుల విడుదలను కోరుతూ, వివిధ జాతులప్రజల స్వయంనిర్ణయ హక్కును గుర్తించాలి.

కమ్యూనిస్టుపార్టీ ప్రచురణపై నిషేధం

ఇట్టిఐక్యతకై కృషిచేసేకమ్యూనిస్టుపార్టీపై మద్రాసు ప్రభుత్వపు చల్లనిదృష్టి పడింది. ఈనెల 7 వ తేదీని మద్రాసుప్రభుత్వం తమిళనాడ్ రాష్ట్రకమిటీచే ప్రచురించబడిన ఒక కరపత్రాన్ని నిషేధించింది. జాతీయ ప్రభుత్వం లేనిదే మన దేశాన్ని మనం జయప్రదంగా రక్షించుకోజాలమనీ, అందుకు కాంగ్రెసునాయకుల విడుదల అత్యవసరమనీ, కాంగ్రెసు-ముస్లింలీగ్ ఒడంబడిక జరిగితే జాతీయైక్యతకు పునాది ఏర్పడి, దాని ద్వారా జాతీయప్రభుత్వాన్ని గుంజుకొన గలమనీ, ఆ కరపత్రంలోని ముఖ్యసూత్రాలు. గత అక్టోబరులో "పీపుల్సువార్" పత్రికలో ఐక్యతావార సందర్భంలో ప్రకటించబడిన వ్యాసానికి యిది అనువాదం. ఈ కరపత్రంకొరకు 14 వ తారీఖున పోలీసులు మద్రాసులోని పార్టీఆఫీసును సోదాచేసి, కొన్ని ప్రతులు స్వాధీనం చేసుకున్నారు. దేశరక్షణకై కృషిచేయడం మద్రాసు ప్రభుత్వదృష్టిలో యుద్ధకృషికి వ్యతిరేకం కాబోలు! జాతీయప్రభుత్వ స్థాపన రాజద్రోహం కాబోలు! జాతీయైక్యతవల్ల దేశానికి మహాప్రమాదం వాటిల్లుతుంది కాబోలు! కాని, భారతదేశం అంతటిలోను- భారతదేశంలోనేకాదు, ప్రపంచమంతట — స్వాతంత్ర్యప్రియులందరూ కోరుతున్నవి యివే. ఇట్టి ప్రచురణలపై నిషేధపుటుత్తరువులు జారీచేయడం, వాటికై సోదాలు చేయడం—దేశరక్షణకు తోడ్పడుతుందని యెవరూ భావించరు; పైగా దేశరక్షణను దెబ్బతీసే పనులు యివి.

అల్లాబక్షు హత్య

1940 నుండి అజాద్ ముస్లిం కాన్ఫరెన్సుకు అధ్యక్షుడుగా ఉంటూ, హిందూ-ముస్లిం సఖ్యతకై తీవ్రి ప్రయత్నాలు గావిస్తుతూన్న సింధురాష్ట్ర మాజీ ప్రధాని, అల్లాబక్షుహత్య భారతీయులందరినీ విషాద సముద్రంలో ముంచింది. అల్లాబక్షు సింధురాష్ట్రానికి ప్రధాన మంత్రిగా ఉన్నంత కాలం తాను కాంగ్రెసుపార్టీలో సభ్యుడు కానప్పటికీ, కాంగ్రెసు కార్యక్రమాన్ని అమలు జరుపుతూ ఉండేవాడు. అజాద్ ముస్లిం కాన్ఫరెన్సుకు అధ్యక్షుడుగా ఉంటూ కాంగ్రెసు - ముస్లింలీగ్ ఐక్యతకై ఎంతో కృషిచేశాడు. ముస్లింలీగ్ నాయకత్వాన్ని యితడు తీవ్రంగా ఖండించుతూ ముస్లిం ప్రజాసామాన్యంకోసే స్వయంనిర్ణయ హక్కును మాత్రం కాంగ్రెసు మొదలైన పార్టీలన్నీ గుర్తించి, ఐక్యతకై గట్టి పునాది వేయడం అవసరమని హెచ్చరించాడు. నిరంకుశాధికారవర్గాన్ని లొంగతీసి జాతీయప్రభుత్వాన్ని స్థాపించడానికి యిదే సరియైన మార్గం అని ప్రచారం చేశాడు. ఇట్టి వ్యక్తి సహజంగా సామ్రాజ్యవాదుల ప్రక్కలో బల్లెంగా పరిణమించాడు. ఎలాగైనా ఈతణ్ణి ప్రధానపదవినుండి తొలగించాలని సింధురాష్ట్ర గవర్నరు ప్రయత్నించాడు. బ్రిటిషు ప్రభుత్వం అవలంబించే పంథాను విరమించుతూ, తన బిరుదులన్నింటినీ విడిచిపెట్టడం ఒకవంకగా దొరికింది. ఇదికారణంగాచూపి, సింధుగవర్నరు అల్లాబక్షును డిస్మిస్ చేశాడు. ఇట్టి వ్యక్తిని చంపిన హంతకుడెవరోగాని, అతడు భారత దేశానికంతటికీ తీరని నష్టం కలిగించాడు. అల్లాబక్షు ఏఆశయంకొరకు జీవించాడో ఆ ఆశయం భారతీయుల హృదయాలలో చిరస్థాయిగావెలుగుతుంది. కాంగ్రెసు, ముస్లింలీగ్లు, హిందూమహాసభవారు, అన్ని పార్టీలవారు యీ హత్యను ఖండించుతూ ప్రకటనలు చేశారు.

బెంగాల్లో ఆహారసమస్య

రాజకీయంగా, విభజించి పాలించే పీరిని అవలంబించుతున్న సామ్రాజ్యవాదులు ఆర్థికంగా ఎట్టి పాలసీని అవలంబిస్తున్నారో చూదాం. బెంగాల్లో ఆహారసమస్య రోజురోజుకూ విషమస్థితి వస్తూంది. లక్నో విశ్వవిద్యాలయంలో చిరకాలంనుండి అర్థశాస్త్ర పండితుడుగావున్న డాక్టర్ రాధాకమల్ముఖర్జీ ఒక ప్రకటన గావిస్తూ, యీసంవత్సరం బెంగాల్రాష్ట్రానికి బియ్యం 35 లక్షల ఒక టన్ను తక్కువ ఉన్నాయని నిరూపించాడు. ఇదిగాక ప్రతి సంవత్సరం దిగుమతి అయే 3 లక్షల 70 వేల టన్నుల గోధుమలు, 1 లక్ష 6 వేల టన్నుల కాయధాన్యాలు, కలిపి మొత్తం 38 లక్షల 77 వేల టన్నుల కొరత ఏర్పడింది. అనగా, దాదాపు 3 కోట్లమందికి ఆహారం [illegible] అయిందని లెక్కలతో రుజువుచేశాడు. ఈసమస్యకు బెంగాల్మంత్రివర్గం అవలంబించే విధానం ఏమిటో చూదాం. మొదట సరకులపై కంట్రోలు పెట్టడం [illegible] ధరలకంట్రోలుమాత్రం అమలుజరపడంవల్ల బియ్యం, గోధుమలు దొంగమార్కెట్టుకు మాయం అయాయి. మార్చినెలలో ధరల కంట్రోలును తీసివేశారు. [illegible] చేస్తే స్టాకులు మార్కెట్టుకు వస్తాయని ఆశించారు. కాని, అలా జరగలేదని సివిల్ సప్లయిస్ మంత్రి అంగీకరించాడు. కాబట్టి మళ్ళీ ధరల కంట్రోలు ప్రవేశపెట్టబడుతుందని అతడు హెచ్చరించాడు. కాని యీ [illegible] గుర్రుగుంటం ఆగడం ఎక్కడ? మార్కెట్లో బియ్యం మణుగు రు. 35 లు మొదలు రు. 40 లు వరకు అమ్ముతోందని మే 5 వ తేదీని బెంగాల్ ప్రధాని అంగీకరించాడు.

రాష్ట్రం అంతటా రేషనింగువద్ధతిని ప్రవేశపెట్టడం ఒక్కటే సరియైన పరిష్కారమార్గం. కాని, బెంగాల్ ప్రభుత్వం తన అవకతవక పద్ధతిని మార్చుకోకుండా ఒక్క కలకత్తాలో రేషనింగ్ ప్రవేశపెట్టబోతూంది. ప్రతిజిల్లాకు కనీసం ఎంతెంతస్టాకు అవసరం ఉంటుందో ఆ స్టాకును గ్యారంటీ చేయకుండా, కొన్ని పట్నాలలో మాత్రం రేషనింగ్ ప్రవేశపెట్టడంవల్ల ఫలితం ఏమంటే గ్రామాలకు, పట్టణాలకు మధ్య వస్తుంది. కలకత్తాలో కంటె పల్లెటూళ్ళలో ధాన్యం ధర హెచ్చుగావుండుటచే పల్లెటూళ్ళనుండి పట్టణాలకు తగినంత స్టాకురాదు. కొద్దికాలంలో ఉన్నస్టాకు అయిపోతుంది. కార్మికులు లాటీలకు బయలుదేరుతారు. అసలువిషయం ఏమంటే, ఆహారపదార్థాల స్టాకు యీరోజున ప్రభుత్వంవద్దనూ లేవు; రైతులవద్దనూ లేవు. నిల్వవ్యాపారస్థులవద్ద పోగై వున్నాయి. వాటిని బయటికి లాగాలి. అప్పుడు రేషనింగును ప్రవేశపెట్టి, స్టాకుల్ని—ధరలనూ కంట్రోలుచేయాలి. ఈవిధానం [illegible] సహకారంతోనే జయప్రదమౌతుంది. రాష్ట్రమంతటా ప్రజాప్రతినిధులతోగూడిన ఆహారకమిటీలను ప్రభుత్వం గుర్తించి, వాటి సలహాప్రకారం నడవాలి.

ఈవిధాను ఒక బెంగాల్రాష్ట్రానికే కాకుండా, దేశంఅంతటికీ వర్తించుతుంది.

తిండి తరువాత బట్ట

ప్రతి మనిషికి తిండితరువాత గుడ్డ ముఖ్యం, కాని, నేటి పరిస్థితు లెలా వున్నాయి? 100 కి కొన్నినూర్లు హెచ్చున గుడ్డ ధర పెరిగింది. యుద్ధానికి పూర్వం రు. 2 యిచ్చి కొనుక్కునే గుడ్డకు ఇప్పుడు రు. 11 యివ్వవలసి వస్తోంది. ధరలకు కంట్రోలు చేయడానికి ప్రభుత్వం ఎట్టిచర్య తీసుకోలేదు. పండిత మదనమోహనమాలవ్య, సి. విజయరాఘవాచార్య, ఎం.ఎస్. అనే, ఎం ఆర్. జయకర్ మొదలయిన ప్రముఖులు ఇటీవల ఒకప్రకటనగావిస్తూ, అందులో ఇలాచెప్పారు:

"వాయిదా బేరగాళ్ళమీద, అధిక లాభాలు గుంజే వ్యాపారస్థులమీద, ప్రభుత్వం వెంటనే తగు చర్యతీసుకొని ప్రజల్ని కాపాడవలసి యుంది బట్ట యొక్క స్టాకును కంట్రోలు చేసి, ధరను నిర్ణయించవలసియుంది. బట్ట ధరను కంట్రోలు చేయడంతోపాటు నూలుయొక్క ఉత్పత్తి, ధరను కూడా కంట్రోలుచేయాలి. అలా చేసి, చేనేత పరిశ్రమకు ప్రోత్సాహం యిస్తే, పేదలకు—మధ్యతరగతి ప్రజలకు కొంత రక్షణ ఉంటుంది నేటిపరిస్థితులలో, వాయిదా బేరగాళ్ళను, అధికలాభాల దోపిడీగాండ్రను, దయతో విడిచిపెట్టకూడదు. ప్రజల బాధల్ని తొలగించడానికి ప్రభుత్వం వెంటనే తీవ్రమైన చర్య తీసుకోవాలి."

చౌకబట్టల ఉత్పత్తి విధానంలో మద్రాసు ప్రభుత్వం కూడా పాల్గొనాలని విశ్వయిం (మిగతా 6 వ పేజీలో)

కామ్రేడ్
కంభంపాటి సత్యనారాయణ

ఆహార సమస్యా పరిష్కారానికి ప్రజల ఐక్యత

హైదరాబాదులో ఆహారపదార్థాల కరువుకల్ల అశాంతి వ్యాపించకుండా చేయడానికి, ఏప్రిల్‌లో కాంగ్రెసు కార్యకర్తలు ఒక ప్రజా ప్రతినిధుల సమావేశం జరిపారు. అందులో యివ్వబడిన సూచనలను నైజాం ప్రభుత్వానికి తెలియపరచే నిమిత్తం శ్రీమతి పద్మజానాయుడు (సరోజినీదేవి కుమార్తె) నాయకత్వాన ఒక డెప్యుటేషన్ పంపబడింది. పైసూచనలను గూర్చి ప్రజలలో ఆందోళన గావించడానికి ఒక పెర్మనెంట్ సంస్థ స్థాపించబడింది. దానిపేరు, "అంజుమన్ ఇన్సెదా-దె-ఖిల్లత్ వజీహానీ అత్నాన్" (అనగా ధాన్యపు కరువును, అధిక ధరలను, అరికట్టే సంఘం).

ఈసంఘం తయారుచేసిన సూచనలకు ప్రజామోదం పొందడానికి ఏప్రిల్ 23 వ తేదీని హైదరాబాదులో ఒక బహిరంగ సభ జరిగింది. అందులో సుమారు 2000 మంది పౌరులు పాల్గొన్నారు. వారిలో చాల మంది సిగరెట్ ఫ్యాక్టరీ కార్మికులు. ఆహారసమస్యను పరిష్కరింపడంలో నైజాం ప్రభుత్వం అవలంబించవలసిన విధానాల్ని గురించి 12 గురు ప్రముఖులు ఉపన్యసించారు. వారిలో ముఖ్యులు కార్మికనాయకుడయిన పతే ఉల్లేఖాన్, "పయ్యామ్" పత్రికా సంపాదకుడైన యం. నరసింహారావుగారు, ప్రముఖ జాతీయవాది డాక్టర్ లతీఫ్ సయ్యద్, హైకోర్టు న్యాయవాది వి. దామకృష్ణారావుగార్లు. హైదరాబాద్ మాజీ పోలీసు కమీషనర్, రాజాబహద్దర్ వెంకటరామరెడ్డిగారిచే ప్రవేశపెట్టబడిన యీక్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది:

"ప్రభుత్వంవారు ఎంతవరకైతే ధాన్యపు రవాణాను అనుమతించరో, అంతవరకు ఆహారపదార్థాల సప్లయి సమస్య పరిష్కారం కాదని హైదరాబాద్ నివాసులమైన మేము విశ్వసించుచున్నాము. ధాన్యాన్ని అధిక లాభాలకోసం పోగుచేసి దాచిపెట్టడం ఇలాగే కొనసాగినట్లయితే, ప్రభుత్వం అట్టి ధాన్యాన్ని స్వాధీనం చేసుకోవాలి. ఈ విషయంలో ప్రభుత్వం నేడవలంబిస్తున్న కటస్థవిధానం విచారమోగమని వ్యక్తమౌతోంది. ఇందువల్ల ప్రభుత్వం యీక్రింది చర్యలను తీసికోవలెనని కోరుచున్నాము:

(1) ఇప్పుడున్న చౌకడిపోల సంఖ్యను హెచ్చించి, వాటిలో సక్రమ పద్ధతిప్రకారం ప్రజలకు ఆహారపదార్థాల సమ్మటః

(2) ప్రజల అవసరాన్ని బట్టి రేషనింగ్ పద్ధతిని ప్రవేశపెట్టుటః

(3) హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్ కార్యనిర్వాహకులలో యీ సంఘప్రతినిధులకు మెజారిటీ ఉండునట్లు చూచుటః

(4) పంటల అధికోత్పత్తికి గాను ప్రభుత్వం బంజరుభూమిని రైతులకు, వ్యవసాయకూలీలకు, పేద్యం చేసుకొనుటకిచ్చి, వారికి అవసరమైన సహాయం చేయుటః

(5) రైతుప్రతినిధులు, ప్రభుత్వప్రతినిధులు, గల ఒకఆహారకమిటీని నిర్మించి, ఆహారపదార్థాల సప్లయి, పంపకములు, ఆ కమిటీకి స్వాధీనం చేయుటః

(6) ప్రజల నిత్యజీవితావసర వస్తువులకు కూడా ధరల కంట్రోలు పెట్టుటః

(7) ప్రతి మిల్లులోను, ప్రతి వర్కుషాపులోను, కార్మికులకు చౌకగా బియ్యం, గుడ్డలు, లభించడానికి చౌకడిపోల ఏర్పాటు.

పైన పేర్కొనబడ్డ ఆహారకమిటీలో ముస్లింప్రజాసంస్థ అయిన "ఇత్తెహాదుల్ ముసల్మీన్" ఇతర ప్రజాసంస్థలయిన ఆంధ్ర కాన్ఫరెన్సు, మహా ఆంధ్ర కాన్ఫరెన్సు, కూడా పాల్గొనడానికి అవకాశం కల్పించబడి యున్నట్లయితే, సంపూర్ణమైన ప్రజా ఐక్యత సాధించబడియుండేది.

గ్రామోద్యోగుల విభిన్న వైఖరులు

నైజాం సంస్థానం, మధిర తాలూకాలో, రివెన్యూ ఇన్‌స్పెక్టరు (గిరదావరు), గ్రామకరణాలు, పటేళ్లు రైతులవద్ద జొన్నలు బస్తాకు రు 12-8-0 చొప్పున కంట్రోలు ధరకు కొని, మధిరలో శ్రీ పారియాం జనార్దనస్వామి అనే షాహుకారుకు యిచ్చి కంట్రోలు ధర ప్రకారమే అమ్మవలెనని నిర్ణయించారు (1రూపాయకు 8 శేర్లు). ఈ షాహుకారు రూపాయకు 6, 7 శేర్లు చొప్పున అమ్ముతున్నారు. ప్రభుత్వం తనకు స్వాధీనం చేసిన జొన్నలన్నీ ఒకరోజులోనే అయిపోయాయని, కంట్రోలు నిర్మూలించబడిందని దబాయించి, రహస్యంగా ఎక్కువధరకు అమ్ముకుంటున్నాడు. పంచదార అమ్మకంకూడా ఈయన చేతుల్లోనే పెట్టబడింది. ప్రభుత్వస్థానిక చౌకడిపోసీయ యితనిదే పెత్తనం. ఈ విధంగా ప్రజల్ని మోసంచేసి, అధిక లాభాలు సంపాదించే వర్తకులకు చౌకడిపోలపై అధికారం ఉండకూడదు. ప్రజాప్రతినిధులతో గూడిన ఆహారకమిటీలకే ఈయాలి.

మధిరకు సమీపంలోనే ఉన్న మడుపల్లి అనే గ్రామంలో యీ సమస్యను ఎలా పరిష్కరించుకుంటున్నారో చూదాం. రైతులు గిరదావరు, గ్రామోద్యోగుల, సహకారంతో తమలో తాము 160 బస్తాలు జొన్నలు వసూలుచేసుకున్నారు. ఊట్ల వెంకటప్పయ్య, మల్లవరపు వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, కోటారెడ్డి, గారలతో ఒక ఆహారకమిటీ ఏర్పడింది. రూపాయకు 8 శేర్ల చొప్పున కంట్రోలురేటు ప్రకారం, రేషనింగ్ పద్ధతి ననుసరించి, ప్రతిరోజూ జొన్నలు అమ్మబడుతున్నాయి. ఈస్టాకు 2 నెలల వరకు సరిపోతుంది. ఒక్క మడుపల్లి గ్రామంలో వసూలుచేయబడిన జొన్నలు కంట్రోలు ధరకు అమ్మబడుతూంటే, మధిర తాలూకాలో అనేకగ్రామాలలో లభించిన జొన్నలు ఒక్కరోజులోనే మాయమై పోయాయా? నైజాం ప్రభుత్వాధికారులు యీ అన్యాయాన్ని గమనించి, పైన సూచింపబడిన మార్పులు గావించాలని కోరుతున్నాం.

కో-ఆపరేటివ్ స్టోరుకు సన్నాహాలు

పశ్చిమగోదావరిజిల్లా వీరవాసరం గ్రామంలో 3-5-43 వ తేదీని గ్రామస్థుల సమావేశం జరిగి, గ్రామరక్షణసంఘం స్థాపించబడింది. అందులో అన్ని కులములమంది సభ్యులు ఎన్నుకోబడ్డారు. అధ్యక్షుడు మద్దాల బాలాజీరావుగారు, కార్యదర్శి ఆదిరెడ్డి అప్పారావుగారు. గ్రామస్థుల నిత్యజీవితావసరము లన్నీ చౌకగా లభించుటకు గ్రామంలో ఒక కో-ఆపరేటివ్ స్టోరు స్థాపించబడింది. సొమ్ము కొంతవరకు వసూలయింది. ఆ స్టోరుకు గ్రామరక్షణ సంఘంవారు విరివిగా సభ్యుల్ని చేర్పించుటకు, వారే స్టోరుకార్యనిర్వాహక సభ్యులుగా పనిచేయుటకు, తీర్మానించబడింది.

ఉమ్మడికొట్లలో ఆహారదినుసుల నిల్వ

తెనాలితాలూకా, కంచర్లపాలెంలో స్థానిక ప్రచారకులు శ్రీరామనవమి ఉత్సవసందర్భంలో పోగయిన సుమారు 200 మంది రైతుల్నీ-కూలీలనూ సమావేశపరచి, ఆహారసమస్యను గురించి తెలియపరిచారు. చక్కవల్లి పెదవెంకటరత్నంగారి అధ్యక్షతను సభ జరిగింది. కామ్రేడ్ చక్కవల్లి నరసయ్య, ఆహారసమస్యను యీరోజున ప్రజలే స్వయంగా ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలకపోతే, సర్వనాశనం ఎలా తప్పదో ఉద్రేకపూరితంగా ఉపన్యసించారు. ఉమ్మడి కొట్లలో ఆహారదినుసుల్ని నిల్వచేయడం ఎంత అవసరమో స్పష్టీకరించారు. బస్తాకు రు. 7 చొప్పున, యకరానికి అరబస్తా చొప్పున, నిల్వచేసుకొనకపోతే, క్లిష్టపరిస్థితి యేర్పడినప్పుడు గ్రామానికి ప్రమాదం సంభవించుతుందని అందరిచేత ఒప్పించారు. కాబట్టి, రెండు యకరాలపైనున్న యకరానికి అరబస్తా చొప్పునధాన్యంనిల్వచేయవలెనంటే ఏ విఘ్నం చేకోదు ఇందుకు గ్రామస్థు లంగీకరించారు. మరునాడు కామ్రేడ్స్ దళాలుగా యేర్పడి, సందేహించుచున్నవారితో చర్చించి, ఒప్పించారు బజారుకు ముగ్గురు పెద్దలచొప్పున ఏర్పడి, వారిద్వారా ధాన్యం పోగుచేసే ఏర్పాటు చేశారు. 500 బస్తా లివ్వడానికి వాగ్దానం చేశారు ఇప్పటికి 100 బస్తాలు కొట్లలో నిల్వ చేయించారు.

డిపోలవద్ద రాజకీయ ప్రచారం

బెజవాడలో లబ్బీపేట డిపోవద్ద వేయబడిన పెద్ద పందిరిలో బియ్యం కొనుక్కోవడానికి రోజూ 300 మంది వరకూ స్త్రీలు సమావేశమౌతున్నారు వారందరికీ మహిళాసంఘాల ఆవశ్యకతను గురించి చెబుతున్నారు. పాటలు వగైరా వైజ్ఞానిక కార్యక్రమం నడుపబడుతోంది. 'ప్రజాశక్తి' చదివి వినిపిస్తున్నారు. రోజురోజుకు వాలంటీర్లసంఖ్య పెరుగుతోంది.

కిరసనాయిలు పంపకం

వినుకొండ తాలూకా (గుంటూరుజిల్లా) రైతుసంఘ కార్యదర్శియొక్క కృషిఫలితంగా, స్థానికతహసిల్దార్ కిరసనాయిల్ పంపకం విషయంలో జరిగే అన్యాయాలను విచారించడానికి చౌకులో సమావేశం ఒకటి జరిగింది. ఎక్కువధరలు, న్యాయమైన పంపకం లేకపోవుట, మొదలైన అక్రమాలను గురించి 40 మంది పౌరులు సాక్ష్యం యిచ్చారు. దీనిపై తహసీల్దారు మరునాటినుండి 7 సెంటర్లలో కిరసనాయిల్ అమ్మిస్తూ, ఎట్టి అన్యాయాలు జరుగకుండా అరికడుతున్నారు.

రైతుసంఘానికి కిరసిన్ లైసెన్సు

నెల్లూరుజిల్లా ఇందుపూరు గ్రామంలో, కిరసనాయిలు అమ్మకం నిమిత్తం రైతుసంఘం తరపున 150 సంతకాలతో అర్జీపెట్టి, తహసీల్దారుతో మాట్లాడి లైసెన్సు సంపాదించుకున్నారు. ప్రతి కుటుంబానికి లెక్కప్రకారం పంచుతున్నారు. ఈ కృషి ఫలితంగా రైతు సంఘంలో 350 మంది సభ్యులుగా చేరారు. 6 గురు వాలంటీర్లు ప్రజారక్షణదళంలో చేరారు.

అక్రమాన్ని తొలగించుట

నెల్లూరుజిల్లా వురిణిగ్రామంలో కిరసిన్ లైసెన్సుదారు, ప్రక్కనున్న మందిరి గ్రామకూలీలకు లెక్కప్రకారం కిరసనాయిలు పోయక, వచ్చిన వారిని తిట్టడం పరిపాటయింది. స్థానిక పార్టీసభ్యులు మంత్రికివెళ్ళి, 41 యిండ్లవారిని సమావేశపరచి, ముగ్గురితో కూడిన ఒక కమిటీని ఎన్నరచి, లైసెన్సుదారు వద్దకు వారితో కలిసి వెళ్ళారు ఇంటికి 0—1—9 చొప్పున కిరసనాయిలుకు వసూలుచేయబడిన సొమ్మును లైసెన్సు దారు కిచ్చి, అందరి తరపున యీ ముగ్గురు కమిటీమెంబర్లు కిరసనాయిలు లెక్కప్రకారం పోయించుకొని, తిరిగి వెళ్ళారు. ఈ కృషిఫలితంగా, పై 41 యిండ్లవారు కూలీసంఘంలో సభ్యులుగా చేరుకున్నారు.

రెట్టింపుసరుకు సప్లయి

తూర్పుగోదావరిజిల్లా ఏనుగమహల్‌లో, స్థానిక కమ్యూనిస్టులు కిరసనాయిలు సక్రమంగా పంచబడేటట్లు సహాయం చేస్తున్నారు కాని, మొత్తం 340 కుటుంబాలకు 5 డబ్బాల కిరసనాయిలు ఎలా సరిపోదో లెక్కలు తయారుచేసి తహసిల్దారువద్దకు రాయబారం వెళ్ళారు ఫలితంగా 5 డబ్బాలనుండి 10 డబ్బాల వరకు సప్లయి ఎక్కువ చేయబడింది. గ్రామస్థులందరికీ యిది సమానంగా పంచబడుతోంది.

షాహుకార్ల సహకారం

బెజవాడ ఆహారకమిటీవారి కృషిఫలితంగా, పడమట అనే గ్రామంలో ఆహారకమిటీ ఏర్పడింది. ఆ గ్రామానికి నెలకు 16 డబ్బాల కిరసనాయిలు వస్తుంది. ఇద్దరు షాహుకార్లు దాన్ని ఆహారకమిటీవారి నిర్ణయం ప్రకారము, ప్రతి యింటికి నెలకు ½ సీసాచొప్పున, టికెట్టు పద్ధతిని, ఇవ్వడానికి అంగీకరించారు. కాని, ఆగ్రామానికి 16 డబ్బాలు చాలవు. 40 డబ్బాలు అయినా కావలసి వస్తాయి సబ్‌కలెక్టరు, 40 డబ్బాలవరకూ ఇవ్వలేమని; ఇంకా యెక్కువ వచ్చు తప్పక యిస్తామని, వాగ్దానం చేశారు. చౌకబియ్యం డిపో కూడా ఏర్పరచడాని కంగీకరించారు.

మొగల్రాజపురంలో కూడా గ్రామ ఆహారకమిటీ తరపున, కార్డుపద్ధతి ప్రకారం కిరసనాయిలు అమ్మబడుతుంది.

దోపిడీవ్యాపారానికి ఇది ప్రోత్సాహం కాదా?

ఆత్కూరు (కృష్ణా) ప్రజారక్షణదళంవారు కిరసనాయిలు ప్రజలకు, లెక్కలప్రకారం రేషన్‌కార్డులు తయారుచేసి, వర్తకుల అంగీకారంతో వాటిని అమలు జరిపించుటకు సిద్ధంగా ఉన్నారు. కాని, గన్నవరం ఫిర్కా రివెన్యూ ఇన్‌స్పెక్టరు వర్తకుల్ని పిలిచి, ప్రజారక్షణ దళంవారి రేషన్‌కార్డుల ప్రకారం అమ్మవద్దని బెదరించారు. "అమ్మ పెట్టా పెట్టదు; అడుక్కు తిననివ్వదు" అన్నట్లుంది యీ రివెన్యూ ఇన్‌స్పెక్టరు వైఖరి ఇది దోపిడీవ్యాపారాన్ని ప్రోత్సహించడం కాక మరేమిటి?

బందరులో రేషనింగు పార్సు

మే 1 వ తేదీని బందరులో 3 చౌకడిపోలు తెరువబడ్డాయి. స్థానిక కమ్యూనిస్టులు సుమారు పదివేల మంది ప్రజలలో గావించిన ఆందోళన ఫలితంగా యీ మూడైనా తెరువబడ్డాయి. 3 నెలల క్రితం ఏ.ఆర్.పి. వారు తీసిన ఆదాయపు లెక్కలు ఎలా తప్పో కమ్యూనిస్టులు తహసిల్దారుకు చెప్పి, తాము స్వయంగా లెక్కలుతీసి కనపరిచారు. తహసిల్దారు కూలి పేటలకు వచ్చి కమ్యూనిస్టుల లెక్కలను తనఖీ చేశారు. వాటిప్రకారం రేషన్‌కార్డులు యివ్వబడ్డాయి. కాని, రోజుకు 4 శేర్లు కావలసిన కుటుంబానికి 2 శేర్లు, యిలా యిస్తున్నారు. అవి అయినా రోజా కూలిపని చేసుకొనేవారికి మాత్రమే యిస్తున్నారు. సాలీలు, పాకీవారు, తాపీపనివారు, రాళ్ళపనివారు, వడ్లెకార్లు, నెలజీతగాళ్ళు, వడ్రింగులు, కుమ్మర్లు, కమ్మర్లు, గుమాస్తాలు - వీరందరికీ రేషన్ కార్డులు లేనేలేవు. 60 వేల మంది జనాభాఉన్న పట్టణంలో ఏ వెయ్యి మందికో రేషనింగు అమలుజరుగుతోంది. మిగతా వారందరిగతి ఏమికాను? స్థానికాధికారులు వెంటనే కలుగజేసుకొని, పేదప్రజలందరికీ రేషనింగ్ అమలు జరుపవలెను.

నాయుడుపేటలో యువజన వలంటీర్ల కృషి

ఈగ్రామంలో, రు. 1కి వడ్లబియ్యం 4½ శేర్లు, వుప్పుడుబియ్యం 5 శేర్లు అమ్మవలెనని గవర్నమెంటు నిర్ణయం కాని, డిపోలలో యీధరకు బియ్యం దొరకడంలేదు. గవర్నమెంటు ధరలను కంట్రోలుచేసిందేగాని, చిత్తూరు, చెంగల్పట్టుజిల్లాలకు దొంగతనంగా వెళ్ళిపోతున్న బియ్యాన్ని మార్కెట్టుకు తెప్పించి అమ్మించడంలేదు.

ఈసమయంలో 10 మంది యువజన వలంటీర్లు ఒక జట్టుగా ఏర్పడి, ముందు ముందు నాయుడుపేటలోని 8 వేల ప్రజలు తిండికి ఎలా ఇబ్బందిపడుతారో తెలియజేస్తూ, దొంగవ్యాపారస్థులకు హెచ్చరిక చేశారు. దీనిని అతిక్రమించి తీసుకు పోతున్నవారిని పోలీసులకు ఒప్పజెప్పారు. కంట్రోలు ధరలకు అమ్మే అన్నిరకాల ఆహారపదార్థములుగల చౌకడిపోలు తెరిపించమని, ఆహారసమస్యపై పెత్తనం ప్రజా ప్రతినిధులు గల కమిటీకిస్వాధీనంచేయాలని, జిల్లాకలెక్టరుకు, తాలూకా మేజిస్ట్రేటుకు 1000 సంతకాలతో మహజర్లు పంపారు.

రైతు - కూలీ సమస్యలు

క్షామముతో దుర్భర బాధలకు గురియౌతున్న రాయలసీమ సోదరుల సహాయార్థం, రాష్ట్రరైతుసంఘ ఆదేశానుసారం యీ నెల పదోతారీఖున "రాయలసీమ దినం" అనేకచోట్ల జరుపబడింది.

తెనాలి తాలూకా రైతుసంఘం, పట్టణ కమ్యూనిస్టు కమిటీల ఆధ్వర్యాన 10 వ తేదీ ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకూ బజారుల్లో బట్టలు, డబ్బు, కారం, బెల్లం, చింతపండు, పాత డబ్బాలు వసూలుచేశారు పైసొమ్ము రు 24-7-6 వసూలయింది. సాయంకాలం ఫీలం రామయ్యగారి అధ్యక్షతన సభజరిగింది సభకు 4 వందల మంది వచ్చారు. సభలో కామ్రేడ్సు మల్లికార్జునశర్మ, రావి శివ రామయ్య, మాదల వీరభద్రరావుగార్లు మాట్లాడారు.

వేటపాలెంలో

కమ్యూనిస్టుపార్టీ, రైతు, యువజన, చేనేతపార్శ్రామిక, సంఘాలయాజమాన్యాన, 35 మంది ఊరేగింపు జరుపుతూ యింటింటికి తిరిగి కరువునిధి వసూలు చేశారు. వడ్లు 44 మానికలూ, బియ్యం 10½ మానికలు, గుడ్డ 60 గజాలు. పైసొమ్ము రు 35-13-2 వసూలయింది.

పొన్నెకల్లులో గ్రామ రైతుసంఘం తరపున సభ జరిగింది. సభకు వందమంది వచ్చారు. కామ్రేడ్ దామినేని ఋక్ష్మయ్య సభ కధ్యక్షత వహించాడు కరువుతో బాధపడుతున్న రాయలసీమవాసులకు సహాయం చేయాల్సిన అవసరాన్ని గురించి ఉపన్యసించిన తర్వాత, ఒక పలక ధాన్యమూ, రూపాయి పావలా డబ్బు వసూలైంది.

నిడుబ్రోలులో గ్రామ రైతుసంఘ యాజమాన్యాన సభ జరిగింది. నాలుగువందలమంది సభకువచ్చారు. కె. హెచ్. రెడ్డిగారు రష్యా-జర్మనీ యుద్ధం బుర్రకథ చెప్పారు. కామ్రేడ్ నల్లూరు శ్రీనివాసాచారి రాయలసీమ కరువు పరిస్థితుల్ని గురించి ఉపన్యసించారు.

అధికాహారోత్పత్తికి అధికారుల ఆటంకాలు

కృష్ణాజిల్లా జొన్నపాడులో 12 గురు పేద రయితులూ, కూలీలూ కలిసి రెండెకరాల 48 సెంట్లు బంజరు భూమిని సాగుచేశారు. పదిబస్తాల ధాన్యం పండింది. బస్తా 1కి రు. 9 ల చొప్పున రు. 90 ల ఆదాయం వచ్చింది. వ్యవసాయపు ఖర్చులు రు. 32 లయ్యాయి. అంటే, ఖర్చులుపోను నికరాదాయం రు. 58 లు మిగిలింది.

ఇందుకుగాను స్థానికాధికారులు బంజరు భూమిని సాగుచేసినందుకు పెనాల్టీగా రు. 89-6-0 లు శిస్తు విధించారు. పోతే రైతుకు రు. 31-6-0 లు నష్టం వచ్చింది.

చూడండి—అధికాహారోత్పత్తికై కృషి చేస్తున్న రైతులపై అధికారులు ఎలా ప్రవర్తిస్తున్నారో.

రామచంద్రపురం తాలూకా కొన్నాడలో సాగుకు లాయకైన భూమి వందయకరాలుంది. కలెక్టరుగారికి రైతులూ, కూలీలూ, ఎన్నిసార్లు పిటీషన్లు పెట్టుకున్నా—అజాపజా లేదు. ఏడిదలో — సాగుకు లాయకుగా సుమారు 60 యకరాలు భూమి ఉంది. ఒక దాకలి 8 కుంచాల భూమిని సాగుచేస్తే మూడురెట్లు పెనాల్టీ విధించారు.

సత్తెనపల్లితాలూకా రైతువర్కర్ల సమావేశం

ఈనెల 8 వ తేదీన సత్తెనపల్లి తాలూకా రైతు వర్కర్ల సమావేశం జాల్ల గురవరాజుగారి అధ్యక్షతను జరిగింది. తాలూకాలోని వివిధ ప్రాంతాలనుండి 40 మంది వర్కర్లు హాజరయ్యారు పొగాకు పన్ను, 6 సెటిల్‌మెంటు, వరద కలుగు నష్టాలను గురించి పేదరిస్తూ, వావిలాల గోపాలకృష్ణయ్య, మోర్తల ఆసురారెడ్డి, కంతంనేని వెంకటసుబ్బయ్య, గార్లు మాట్లాడారు. రీసెటిల్‌మెంటు రద్దుకావలెననీ, పొగాకుపన్ను బారము తగ్గాలనీ, దీనిపై రైతుసంఘంతరపున పదోతేదీనుండి ప్రచారం జరిపి, 20 వ తేదీన రాయబారం నడపాలనీ తీర్మానించారు. పదోతారీఖునుంచి తాలూకాలోని వివిధ గ్రామాల్లో యాత్రాదళంవారు ప్రచారం చేస్తున్నారు.

పశ్చిమ గోదావరిలో రైతుల ఆందోళనా ఫలితం

గత మూడు సంవత్సరాలనుంచి గోదావరి నీటి పంపకం విషయంలో ప్రభుత్వం "ప్రపోర్షనేట్ డిస్‌ఛార్జి" పద్ధతి అమలు జరపటంవల్ల రెండోపంటకు నీరు అందటంలేదు. అందువల్ల పశ్చిమ డెల్టాలోని సుమారు నూటయాభై గ్రామాల రైతులు ఛీఫ్ ఇంజనీరుకూ, తదితర పి. డబ్ల్యు. డి. అధికారులకూ, ప్రభుత్వానికి అనేకసార్లు మహజర్లు పంపుకున్నారు. టెలిగ్రాము లిచ్చారు రాయబారం వెళ్ళారు.

ఈ ఆందోళనా ఫలితంగా, ఏప్రిల్ 30 వ తారీఖున మూసివేయాల్సిన గోదావరి కాలువను మే 10 వ తేదీ వరకూ తెరిచిఉంచారు. చెరువులకూ, అకుమళ్ళకూ నీరు సప్లయి అవుతోంది. ఇందువల్ల ప్రపోర్షనేట్ డిస్‌ఛార్జి పద్ధతికి మూలకారణం గోదావరిలో నీరు నిల్వ చేయక పోవటమేనని స్పష్టంగా కనపడుతోంది.

కాబట్టి గోదావరినదిలోని మెట్టలు తీయించి నీరు నిల్వచేయాలని రైతులంతా నిరంతరాందోళన కొనసాగించాలి. ఈ విషయమై మద్రాసు ఛీఫ్ ఇంజనీరువద్దకు పశ్చిమ గోదావరి జిల్లారైతుసంఘం తరఫున రాయబారంకూడా పంపుతున్నాం—అని జిల్లారైతు సంఘ కార్యదర్శి కృత్తివెంటి వెంకటేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.

పెనుగొండతాలూకా రైతుసంఘ ఎన్నికలు

ఈనెల మూడోతేదీన పెనుగొండ తాలూకా రైతు సంఘ ఎన్నికలు జరిగాయి. గత మూడుమాసాలనుండి తాలూకాలో రైతుసంఘం నిర్వర్తించిన పనిని గురించి కామ్రేడ్ దావప్ప రిపోర్టు యిచ్చిన తరువాత ఎన్నికలు జరిగాయి.

టి. యస్. వంశిరెడ్డిగారు అధ్యక్షులుగానూ, ఎం. కె. దాసప్పగారు కార్యదర్శిగనూ, మరి ఆరుగురు కార్యవర్గసభ్యులుగనూ ఎన్నుకోబడ్డారు.

వీరవాసరంలో వెల్లమ్మ చెరువును తవ్వించాలి

పశ్చిమ గోదావరిజిల్లా వీరవాసరంలో 'వెల్లమ్మ చెరువు' అనే ఒక చెరువువుంది. గ్రామస్థులం దరికి యీ చెరువునీళ్ళే ఆధారం. చాల కాలంనుంచి ఆ చెరువు తవ్వకపోవటంవల్ల పూడిక పడింది. గ్రామస్థులు ఆందోళన చేస్తూండడంవల్ల 1941 లో జిల్లా బోర్డువారు 1150 రూపాయలు మంజూరు చేశారు. 1942 లో కంట్రాక్టుకుకూడా యిచ్చారు. కాని ఆ కంట్రాక్టరు కూలీరేట్లు పెరిగాయనీ, తనకేమీ లాభంరాదేమోననీ, పనిచేయించకుండా సాచేతక్రిందపెట్టాడు. ప్రజలు నీటికోసం అనేక యిబ్బందులు పడుతున్నారు. వెంటనే ఆ చెరువు త్రవ్వించుయేర్పాట్లు చేయించవలెనని అసిస్టెంటు ఇంజనీరుగారివద్ద రెండువందలమంది గ్రామస్థులు గోలపెట్టుకుంటూ అర్జీలు దాఖలు చేసికొన్నారు.

ప్రజలు నీటికోసం తహతహ లాడి పోతున్నారు. మురికినీటిని తాగుతూనే గడుపుకుంటున్నారు. కాబట్టి వెంటనే పని ప్రారంభించ స్థానికాధికారులు ప్రయత్నించాలి.

"మే" దినోత్సవం

ఎం. యస్. యం. రైల్వే పనివారల సంఘం గుంతకల్ బ్రాంచి యాజమాన్యమున మేదినోత్సవము జయప్రదముగా జరుపబడెను. రైల్వేమీది కార్మికులకూడా వచ్చుటకు అనుకూలపడుటకు, 2-5-43 వ తేదీ (ఆదివారం) 'మే'దినాన్ని జరిపారు. వందవ్యాల, హిందూపురం, ద్రోణాచలం, మద్దికెర, తుగ్గలి, అనంతపూర్, బంగారుపల్లె, ధర్మవరం మొదలగు ప్రాంతాలనుండి, గుంతకల్‌లోని అన్ని డిపార్టుమెంటు కార్మికులు మొత్తం 350 మంది సాయంత్రం 6½ గంటలకు యూనియన్ ఆఫీసునుండి ఊరేగింపుగా బయలుదేరి, రైల్వేకాలనీఅంతా చుట్టి, రైల్వే చౌకడిపోవద్ద సాయంత్రం 8½ గంటలకు బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఎం. గోవిందరు అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. ఫాసిస్టు ప్రతికూలగీతాలతో సభ ప్రారంభింపబడెను.

మేడ్ నారాయణస్వామి 'మే'దే ప్రాముఖ్యాన్ని గూర్చి విపులంగా చెప్పారు తరువాత కామ్రేడ్ బోలే పెద్ది నరసింహమూర్తి జపాను ఫాసిస్టులు యిండియా సరిహద్దులలో పొంచియున్న సమయాన, బ్రిటిష్‌ప్రభుత్వం జపానునెదిరించుటకు ఎటు ప్రజలను సమాయత్తపరచుటలేదో, జాతీయ నాయకులను జైళ్ళలో యుంచి, జాతీయైక్యత కుదరకుండా దేశంలో ఎటువంటి కల్లోలాన్ని తెచ్చి పెట్టిందో, ఆహారసమస్యను పరిష్కరించలేక ప్రజలను యెలాంటి బాధలకు గురిచేస్తున్నదీ విపులీకరించారు. జపాను ఫాసిజాన్ని ఎదుర్కొనాలంటే, దేశంలో బయలుదేరిన కరువును నివారించుటకు, జాతీయప్రభుత్వ మొక్కటే తగియున్నదని, దానిని బ్రిటిష్ ప్రభుత్వమునుండి గుంజుకోటానికి జాతీయైక్యతయేర్పడినట్లయితే సులభసాధ్యమవుతుందని, చెప్పారు.

తరువాత కామ్రేడ్ నారాయణస్వామి గత మేడే మంది యీ మేడే వరకు గుంటకల్ బ్రాంచి జరిపిన పోరాటాలు, సాధించిన విజయాలు, లోపాలు, ముందు కర్తవ్యం గూర్చి విపులంగా ఉపన్యసించెను. యీ క్రింది తీర్మానములతో సభముగిసెను.

మేడే సందర్భమున, ధైర్య సాహసములతో ఫాసిస్టులను వెనుదరుముతూ, ప్రపంచ ప్రజలను ఫాసిస్టు అపాయమునుండి కాపాడుచున్న అజేయ రెడ్ ఆర్మీని అభినందిస్తూ, ఫాసిజాన్ని యెదుర్కొనుటకు ఉత్పత్తి నెక్కువచేయుచున్న రష్యా, చైనా, అమెరికా, బ్రిటిషు కార్మికులను అభినందిస్తూ; ఫాసిస్టు వ్యతిరేక ఖైదీలనందరినీ వెంటనే విడుదల చేయాలని కోరుచూ, గుంతకల్ లోకోఫోర్‌మన్, డి. టి. యస్. టి. లు బాధ్యతలేకుండా ప్రవర్తించుచుండుటచే లోకో కార్మికులకు రోజురోజు పెరిగిపోవుచున్న కష్టాలపై వెంటనే యెంక్వయిరీ జరపాలని రైల్వే యేజంటును కోరుచూ; తీర్మానాలు చేయబడెను.

హుబ్లీ, పాకాల

హుబ్లీలో దాదాపు 1000 మంది రైల్వేకార్మికులు 1 వ తేదీన 'మే' దినోత్సవం జరిపారు. కామ్రేడ్ కాంతప్ప అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగ సభలో ఫాసిస్టు సేనమూకంతో హోరాహోరీ పోరాడుచున్న ప్రపంచ కార్మికవర్గంతో ఐక్యతనుప్రకటిస్తూ కామ్రేడ్స్ చల్‌గేరి, హోళగుండి, ముత్తుస్వామి, గారలు ఉపన్యసించారు.

పాకాల రైల్వే కార్మికులు సుమారు 100 మంది మే 1 వ తేదీని సమావేశమై, రైల్వేకార్మికుల కష్టాలను గురించి తీర్మానాలు గావించారు.

మదనపల్లెలో మొట్టమొదటిసారి 'మే' దినోత్సవం జరిగింది 1 వ తేదీ సాయంత్రం జిల్లా కమ్యూనిస్టు కమిటీ ఆఫీసులో పట్టణమందలి కార్మికులు, రైతులు, విద్యార్థులు, చేతిపనివారు కామ్రేడ్ లక్ష్మీనారాయణ అధ్యక్షతక్రింద సమావేశమయారు. ప్రస్తుత జాతీయ-అంతర్జాతీయ పరిస్థితుల్ని గురించి కామ్రేడ్ దక్షిణామూర్తి, డి. సీతారామయ్యగారలు ఉపన్యసించారు.

ఏలూరు

'మే' దినోత్సవ సందర్భంలో మధ్యాహ్నం 12 గంటలకు దాదాపు 60 మంది పార్టీ సభ్యులు, సానుభూతిపరులు సమావేశమై 'మే' దే ప్రాముఖ్యతను గురించి ఉపన్యాసాలీయబడ్డాయి. పడమర వీధిలో మధ్యాహ్నం 3 గంటలకు, రాత్రి 9 గంటలకు, బుర్రకథలు చెప్పారు. రాత్రి గం 9 లకు కార్మికసంఘ కార్యాలయంవద్ద చెప్పబడిన బుర్రకథకు దాదాపు 600 మంది స్త్రీ పురుషులు హాజరయారు. కథలో ఆహారసమస్యను గురించి, మేడే ప్రాముఖ్యతను గురించి బోధించారు.

సోమేశ్వరం

రామచంద్రపురంతాలూకా, సోమేశ్వరం (తూర్పు గోదావరి) గ్రామంలో ఫిర్కా యువజన సంఘం తరపున 'మే'దినోత్సవం జరిగింది. మధ్యాహ్నం సోవియట్ చిత్ర ప్రదర్శనం. సాయంత్రం ఊరేగింపు, జెండా ప్రతిష్ఠాపన, సభ, జరిగాయి. రాత్రి పసలపూడి యువకులచే "దేశభక్తులు", "ద్రోహి", "కొరియా స్వాతంత్ర్యఘోష", "ప్రేమగీతిక" అనేనాటికలు ప్రదర్శించబడ్డాయి. సుమారు 2000 మంది ప్రజలు హాజరయారు.

★

"మాపార్టీని మేమే పోషించుకుంటాం"

రేపల్లె తాలూకా చోడాయపాలెంలో 200 లకుపైగా వ్యవసాయ కూలీలున్నారు. వీరికి మొదటి నుండి క్రిస్టియన్ సంఘం ఉండేది సంవత్సరం నుండి వ్యవసాయకూలీ సంఘంతో పార్టీకి సంబంధ మేర్పడింది. స్థానిక సమస్యలపై తీవ్రంగా పనిజరిగింది. ఇప్పుడు నూటికి నూరుమంది పార్టీని తమ పార్టీగా చూసుకుంటున్నారు. పార్టీపై వల్లెత్తుమాట పడనీయరు. తమ సంఘంతరపున పార్టీకి రు 50-0-0 విరాళం ఇచ్చారు. ప్రతిసంవత్సరం ఈ విధంగా ఇచ్చేదమని వాగ్దానంచేశారు. వారంతటవారే నిర్ణయించుకొని, ఆర్గనైజరు అచటికి వెళ్ళినపుడు డబ్బులిస్తూ తమ పార్టీని తామే పోషించుకుంటామని వాగ్దానంచేశారు.

విలేఖరులకు

ప్రజాశక్తికి అత్యవసరమైన వార్తల్ని పంపు విలేఖరులు ప్రెస్ టెలిగ్రాముల్ని పంపవచ్చు. కాని ఆ టెలిగ్రాములు సోమవారంనాడు మధ్యాహ్నం 12 గంటలకు ఆఫీసుకు చేరాలి.

అతిప్రాముఖ్యమూ, అవసరమూ అయిన వార్తల్ని మాత్రమే టెలిగ్రాములద్వారా పంపించండి.

ప్రెస్ టెలిగ్రాం ఛార్జీలు :

మొదటి వలపై మాటలకు	0—9—0
ఆపైన ప్రతి 5 మాటలకు	0—1—0

టెలిగ్రాం అడ్రసు - ప్రజాశక్తి, బెజవాడ.

— మేనేజరు

★ ప్రపంచ యుద్ధసమీక్ష

ఉత్తరాఫ్రికాలో శత్రుశేషంలేకుండా తుడిచేశారు. మిత్రరాజ్య సేనలు జర్మన్ సర్వసేనాధిపతి జనరల్ వాన్ ఆర్నిమ్, ఇటలీ సేనాధిపతి జనరల్ మెస్సి, [illegible] మొత్తం 11 మంది ఉన్నత సైనికోద్యోగులు, 1,50,000 మంది శత్రు సైనికులు, [illegible]

ఉత్తరాఫ్రికా యుద్ధం అంతటిలోను (లిబియా, ట్యునీషియా యుద్ధాలు కలిపి) జర్మన్ల మొత్తం 2,50,000 మంది సైనికుల్ని పట్టుకోయారు. ఇటలీవారు 3,54,000 మందిని పోగొట్టుకున్నారు.

[illegible]

యూరప్

[illegible]

ఇటలీలో

[illegible]

రెండో రంగంతో పాటే జపాన్ మీద ఎదురుదాడి ఆరంభమవాలి

— కామ్రేడ్ తాపీ మోహనరావ్

జయం అత్యం చేర్చినట్లయింది. ట్యునీస్, బిజర్టాలను ఆక్రమించుకోవడంతో పాటు, బ్రిటిష్ అమెరికన్ విమానాలు ఇటలీలోని నేపుల్సు మొదలైన ముఖ్యప్రదేశాలమీదా, సిసిలీ, సార్డీనియా, దీవులమీదా చాల తీవ్రంగా బాంబులు కురిపిస్తున్నాయి. ఇటలీరాజు ఎమాన్యుయల్, రాజ్యాధికారం వదలుకొని యువరాజుకి పట్టం కట్టనున్నాడని ఒక వార్త. [illegible]

వాషింగ్టన్‌లో జరుగుతూన్న సంభాషణలను గురించి ఏమీ పైకి పొక్కనీయకుండా నాలు కట్టుదిట్టంచేశారు. అన్ని రంగాల్లోను వెంటనే విజయం సాధించగల చర్యలను గురించే ముఖ్యంగా ఈ చర్చలు జరుగుతున్నాయని అందరూ అనుకుంటున్నారు.

సరిగ ఇదే సమయంలో జనరల్ ఫ్రాంకో ఒక ప్రకటనచేశాడు "యుద్ధంలో [illegible]

జర్మనీ

[illegible]

సోవియట్ పాత్ర

[illegible]

మాటలుకాదు, కావలసినది

[illegible]

వాషింగ్టన్ సమాలోచనలు

[illegible]

వృద్ధినిరోధకవర్గాలకు, ముష్యునిచ్ ముఠాకు, [illegible] మానుకొన్నే, ఈపద్ధతి నచ్చకపోవచ్చును. యూరప్‌లో రెండో రంగం వెంటనే ప్రారంభించడం అంటే, ప్రజా విప్లవశక్తులకు చేయూతనివ్వడం అవి. సోవియట్ ప్రభావాన్ని [illegible] వీరి భయం. అప్పట్లో రెండో రంగం ప్రారంభించడం తమ ఆశయాలకు అనుకూలం కాదని, అందువల్ల నవివిక్కూటో ఏదో అడావుడిచేసి, ప్రతిఘ్నదృష్టిని యూరప్‌నుంచి మరల్చాలని, ఈ ప్రతిదో[illegible] సన్నాగాల్ని [illegible] వచ్చును. ఈ ఆటలను సాగనీయకుండా ప్రజాశక్తులను సంఘటితపరచుకొని, వీరి కుతంత్రాలను భగ్నపరచాలి.

సోవియట్ సన్నాహాలు

నాజీలు ఆటుగడియలు సమీపించాయని సోవియట్ [illegible]

కర్తవ్యం

[illegible]

17–6–43

(3 వ పేజీ తరువాయి) [illegible]

జమీన్ రైతుపత్రిక అపర్యూనిస్టు పంథా

— కామ్రేడ్ ఖండవల్లి కృష్ణారావు

సామ్రాజ్యవాద యుద్ధకాలంలో నెల్లూరుజిల్లా [illegible]

దని ప్రకటి పలిదిన వె. టనే. జమీందారు ఎ దురూ ఫన [illegible] పిరిచ్చి, మరోనెవు రైతు మహాసభ లేవరూ వెళ్ళ వద్దని ఆటంకపరచారు. రైతుల సమీకరణ యిప్పుడేరి "జమీన్‌రైతు" ముఠాకూడా రైతు మహాసభకెవరూ పోవద్దని ప్రచారంచేసింది. ఈ విధంగా, ఉభయులూ పమిష్టి ఆశయంతో రైతు ఉద్యమాన్ని బలహీనపరచ జూస్తున్నారు.

కాంగ్రెసువాదుల్ని హిందూమహాసభకు వొప్పగింపచలేము. [illegible] సామ్రాజ్యవాద విధ్వంసవిధానానికి వొప్పగింపలేము. దేశాన్ని జపాన్‌దాడికి వొప్పగింపటలేను వహాయపడుతూన్న "జమీన్‌రైతు" ముఠాయొక్క పన్నాగాలను ప్రజలు ఎదుర్కోవలసి యుంది.

●

కాకినాడ బేలింగుప్రెస్ పనివారల విజయము

తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారు కాకినాడ గోదావరి బేలింగుప్రెస్సు మేనేజిమెంటుకు, పనివారలకు వచ్చిన తగాదాలో ది 7–6–43 వ మేనేజిమెంటు కూలీలకు పాతరేటులు అనగా నల్లా (కొలుకుక్క) రేటు 18 0–2–0 ను, కాటపిచురేటు 18 0–8–0 యివ్వవలెనని ఆర్డరు ప్యాసుచేసారు ఈ రేట్లు 1939 లో లేబరుకమీషనరు ఎవార్డురేట్లయి వున్నాయి.

భూస్వాములకు సహాయం

[illegible] భూస్వాముల ఆధ్వర్యాన ఒకసభ జరిగింది. దాని ఉద్దేశం, ధాన్యానికి హెచ్చు [illegible] రు 80 మంది రు 100 లు వరకు వస్తుందానికి (వంటమీద కంట్రాక్టు కొనుగోలు [illegible]

[illegible]

జమిందారుకు సహాయం

[illegible]

ప్రచారకదళాల కృషి

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలో, ఒక ప్రచారకదళం, గొల్లసుద్దుల మొదలయిన రూపాల్లో ప్రచారం చేస్తూ, మొత్తం 19 మీటింగులు జరిపింది. 3300 మంది ప్రజలు మీటింగులలో పాల్గొన్నారు. రాయితీమ కరువు నివారణ నిధికి రు. 37–12–6 వసూలు చేశారు.

వంపం అనే గ్రామంలో మీటింగుకు ప్రజలు రాక [illegible] పోలీసులు వచ్చి, మీటింగు పెట్టేవారిని అరెస్టు చేస్తాం, ఎవ్వరూ వెళ్ళవద్దు ప్రజల్ని బెదరగొట్టారు. కాని, ప్రచారకదళం తనకృషిని మానలేదు. [illegible]

గుడూరు డివిజన్‌లో

గుడూరు డివిజన్‌లో 19–4–43 వ తేదీనుండి 4–6–43 వ తేదీవరకు ఇదేవిధంగా ప్రచారకదళ కృషి జరిగింది. ప్రతి గ్రామంలోను ఉదయం ప్రభాతభేరీలు, తరువాత వీధుల వెంట ఉత్సవాలు జరిగాయి. ఆహార లెక్కలు తయారు చేయటం, యువజన సంఘం, మొదలైన వాటికి విరాళాలు వసూలుచేయటం జరిగింది. యువజనసంఘానికి మొత్తం రు 118–8–0 వసూలయింది. సాయంత్రంపూట సాధువేషాంద్వారా, ప్రచారం జరిగేది. ఈ విధంగా మొత్తం ఆరువేలమందిలో రాజకీయచైతన్యం కలిగించారు ఈనెల మొదటతేదీ రాత్రి వెంకటగిరిలో కామ్రేడ్ గణేశ్వరరావు, ఐర్మారో ఒక ముదుసలి తన ముద్దుకుమార్తెను జపాను కిరాతకులు హింసించి చివరకు హత్యచేయడం తలచుకొని దుఃఖించడం అభినయించారు. సభకువచ్చిన 800 మందిని ఈ దృశ్యం పరవశులను చేసింది.

తెనాలి తాలూకా

యువజనసంఘం స్పోర్ట్సు

ఈనెల 5, 6 తేదీల్లో దుగ్గిరాలలో [illegible] యువజన సంఘం స్పోర్ట్సు [illegible] వెయిటుసు, బాడ్మింటన్, ఈత, పరుగుల, [illegible] అట్లల్లోను, పాటలు, వాగ్వాదాల్లోను [illegible] జరిగాయి. పాటలపోటీలో గొల్లసుద్దుల్లాంటి [illegible] మద్దులే కైనా గెరిల్లా యోధుల బుర్రకథ చెప్పారు. [illegible] పాటల పోటీలో పాల్గొని [illegible] చెప్పారు. [illegible] నారాయణ [illegible] వర్గాల మీ తెలంగాణా బుర్రకథ చెప్పారు. [illegible] గారు జరిపిన వ్యాయామ ప్రదర్శనం చేశారు.

6 వ తేదీ రాత్రి బహిరంగ సభ జరిగింది. 12 వందలమంది ప్రజలు సభ కరుదెంచారు. కామ్రేడ్ కె. కోటేశ్వరరావు ప్రస్తుత జాతీయ పరిస్థితుల్లో యువకుల కర్తవ్యాన్ని గురించి ఉపన్యసించారు. బహుమతుల పంపకం సందర్భంలో ఒక బహిరంగసభ జరిగింది. అపసభలో కామ్రేడ్ యం రాధాకృష్ణ, ఎం. ఏ. స్పోర్ట్సుయొక్క ఆవశ్యకతనుగురించి ఉపన్యసించారు.

"ప డో సి"

ఇది మదన పల్లెనుండి వెలువడుతూన్న మాసపత్రిక. హిందూ - ముస్లిం సఖ్యతకై కృషిచేస్తుంది. సంపాదకులు. శ్రీ సి. చంద్రశేఖరం అలీఖ్ అలీ గారలు. సం. చందా రు. 1–2–0

★ కార్మిక లోకం ★

1942 డిసెంబరులో కలకత్తాలో సమావేశమైన అఖిలిండియా రైల్వేకార్మికుల ఫెడరేషను. రు 250 ల వరకు జీతంతెచ్చుకునే రైల్వేనర్కార్లుఅందరికి 30% అధిక ధరల అలవెన్సు ఇవ్వాలని తీర్మానించింది. కాని ప్రభుత్వం ఇంతవరకు ఆ తీర్మానాన్ని గమనించకపోగా, కొత్త కరువు అలవెన్సు స్కీము నొకదానిని ప్రవేశపెట్టింది. ఈ కొత్తస్కీమును నిరసిస్తూ, అఖిలభారత రైల్వే కార్మికుల ఫెడరేషన్‌వారి కలకత్తా తీర్మానాన్ని అమలు జరపమని కోరుతూ, వివిధప్రాంతాలలో రైల్వే కార్మికులు ఆందోళన గావిసుతున్నారు. ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోతూ. అసలు ఆహారమే దొరకడం కష్టమౌతూన్న ఈరోజులలో, 100కి 30 వంతుఅయినాకరువు అలవెన్సు లేకపోవడం అన్యాయమని. రైల్వే కార్మికులకు ఆహారం నల్లయి చేసేటందుకు చౌకధరలదిపోలు ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, రైల్వేకార్మికులు ఆందోళన చేస్తున్నారు.

హుబ్లీ

6–5–43 వ తేదీని హుబ్లీలో సుమారు వెయ్యిమంది రైల్వేకార్మికులు సభజరిపారు. ఆసభలో కలకత్తాతీర్మానాన్ని గవర్నమెంటు అంగీకరించి [illegible]

రాజమండ్రి

[illegible]

1–5–43 వ తేదీని పాకాల రైల్వే కార్మికులు మే దినోత్సవం జరిపారు. సభకు 100 మంది కార్మికులు హాజరయ్యారు ఆసభలో కూడ కలకత్తాతీర్మానాన్ని ప్రభుత్వం అంగీకరించాలని, చౌకధరల దిపోలు పెట్టి కార్మికులకు ఆహారంనల్లయిచేయాలని, కోరుతూ తీర్మానించబడింది దీనితోపాటు, మార్చి 28. 29 తేదీలలో ఢిల్లీలో సమావేశమైన అఖిలభారత రైల్వేకార్మిక ప్రతినిధుల కన్వెన్షనుచే ఎన్నుకొనబడిన కె. యల్. నరసింహంగారిని సంప్రదింపుల కమిటీనుండి తొలగించిన జమ్నాదాస్ మెహతా చర్యను నిరసిస్తూకూడ తీర్మానించారు.

స్టేషనుమాష్టరు దురాశ

గూడూరు రైల్వే ట్రాన్షిప్ షెడ్ కూలీలు జీతాలు ఎక్కువచేయాలని గత రెండునెలలనుండి ఆందోళనచేస్తున్నారు. ఇక్కడ ఈ ట్రాన్షిప్ కంట్రాక్టు స్టేషనుమాష్టరుగారిదే. ఆయన కూలీలకు తక్కువకూలి (నెలకు పది రూపాయలకంటె ఎక్కువ వుండదు) యిచ్చి, లాభం కొట్టేస్తున్నారు. కూలీల ఆందోళన ఎక్కువయిందని, పరిక్కగ్రామాలనుంచి 9 మంది దొంగకూలీలను తీసుకొచ్చి ప్రవేశపెట్టారు. 20–10 సంవత్సరాలనుంచి [illegible]

కోఆపరేటివ్ స్టోర్సు మూసివేశారు

[illegible]

ఉపయోగకరంగా ప్రతిదేవి రోజుకు సుమారు 400 మంది కూలీలు ఇక్కడ ఆహారపదార్థాలు కొనుక్కుంటూండేవారు ఈస్టోర్సు వుండనే వంకతో, మైకాపరిశ్రమలు కూలీలకు కూలిని హెచ్చుచేయలేదు. ఇప్పుడు యాజమానులకు నష్టం వస్తోందనే నెపంతో స్టోర్సునే మూసివేశారు. ఇది కనిపెట్టి ఇతర వర్తకులు అదివరలో రూపాయికి 4 3/4 సేర్లు యిచ్చే ధాన్యం 3 ½ సేర్లకు తగ్గించారు. మైకా గనులలో లక్షలకొలది లాభాలు సంపాదిస్తూ. కూలీలకు ఆహారం నల్లయి చేయడంలో కాద్రి నష్టంవచ్చిందని 5000 మంది కూలీలకు ఆహారం దొరకకుండా చేయడం అన్యాయం. స్టోర్సును తిరిగి నెలకొల్పాలి.

మునిసిపల్‌కార్మికుల విజయం

రాజమండ్రి మ్యునిసిపల్ పనివారల సంఘం తరఫున, 0–8–0 కరువుభత్యం అమలుజరుపనుని నైట్ సాయిల్‌లారీ తీసివేసి బండ్లు ఏర్పాటుచేయుమని, ప్రావిడెంటుఫండు, గ్రాట్యుటీ, జీతనష్టం, క్వార్టర్సు, దుస్తులనల్లయి, హెచ్చుజీతాలు, నైటు మ్యాట్లు, చౌకడిపోలు, మొదలగువాటికై చేసిన ఆందోళనఫలితముగా మ్యునిసిపల్ అధికారులు కరువుభత్యం 0–8–0 యిస్తూ, లారీనిష్టం తీసివేసి బండ్లు ఏర్పాటు చేస్తామని అంగీకరిస్తూ, మిగతా కోర్కెలను గురించి [illegible]

షాప్ ఎంప్లాయీస్

[illegible]

బ్రిటిష్ లేబరు, కమ్యూనిస్టు, పార్టీలు ఏకమైతే —

"ఈనాడు బ్రిటిష్ దేశమంతటా ప్రతి ట్రేడ్ యూనియన్లలోను, ప్రతి కోఆపరేటివ్ సంస్థలోను, ఇదివరకెన్నడూ లేనంత జోరుగా రాజకీయ చర్చలు జరుగుతున్నాయి. బ్రిటిష్ కార్మికోద్యమంలోని కుళ్ళును కడిగేసి, ఆ ఉద్యమానికి కొత్తజీవం పోయగలుగుతున్నాయి. ఈ చర్చలు. బ్రిటిష్ కార్మికోద్యమంలో ఇది అపూర్వం."

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ హారీపాలిట్, "బ్రిటిష్ కార్మికులారా, ఏకముగండు!" అనే పుస్తకంలో ఈ పై విషయం తెలియ పరిచారు. బ్రిటిష్ కార్మికులు ఇంత తీవ్రంగా చర్చిస్తున్నది లేబరు పార్టీ, కమ్యూనిస్టుపార్టీ కలయికను గురించే. కమ్యూనిస్టుపార్టీ లేబరుపార్టీలో చేరడానికి లేబరుపార్టీ నాయకత్వం అనుమతించేలా చేయాలని, గత రెండు నెలలకు పైగా బ్రిటన్‌లో తీవ్రప్రచారం జరుగుతూంది. ఇప్పటికప్పుడే 2780 కార్మిక సంస్థలు ఈ కలయికను బలపరుస్తున్నాయి. పైన తెలిపిన చర్చలు సాగుతున్నకొద్దీ ఇంకా ఎక్కువగా ఉద్యమానికి బలం చేకూరుతూంది. లెక్కవేసి చూస్తే, ప్రతి నెలకు 800 ఎక్కువ సంస్థలు కమ్యూనిస్టుపార్టీ కోరికను బలపరుస్తున్నాయి.

నానాటికి ఎక్కువ బలం

త్వరలో జరుగబోయే లేబరుపార్టీ సమావేశంలో 4,80,000 సభ్యత్వంగల గనికార్మికుల సంఘం (పెద్ద కార్మిక సంస్థలలో ఒకటి), ఇంజనీర్ల సంఘ సమ్మేళనం (బలంవిషయంలో బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్లలో మూడవది), మొదలైన ఇంకెన్నో సంఘాలు కమ్యూనిస్టుపార్టీ కలయికకు అనుకూలంగా ఓటుచేస్తాయని అనుకొంటున్నారు. లేబరుపార్టీయొక్క అభివృద్ధినిరోధక నాయకత్వానికి పట్టుగొమ్మ అయిన ట్రాన్స్‌పోర్టు (రవాణా) పనివారల సంఘంలో ఈ సమస్యమీద తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి.

కొందరు పార్లమెంటు సభ్యులు, ఇతకొందరు స్థానిక కౌన్సిలర్లు ఈ ప్రచారాన్ని బలపరుస్తున్నారు.

ఈవిధంగా కమ్యూనిస్టు పార్టీకి సానుభూతి, సహకారాలు హెచ్చడం, లేబరుపార్టీ నాయకత్వానికి కంటిలో నలుసుగా వుంది. లేబరుపార్టీలో చేరడానికి కమ్యూనిస్టు పార్టీకి అనుమతి నిరాకరించింది నాయకత్వం. ఇలా నిరాకరించడానికి చిల్లిగవ్వపాటి విలువ చేసే న్యాయమైన కారణం ఏమీ చెప్పలేకపోయారు. కమ్యూనిస్టు పార్టీ ఆర్థికంగా స్వతంత్రం కాదనీ, మాస్కో డబ్బుమీద ఆధారపడి వుందనీ, వీళ్ళ దుష్ప్రచారం. పెట్టుబడిదారుల ప్రతుల ప్రచారంగల "డెయిలీ హెరాల్డు" పత్రిక ద్వారా కమ్యూనిస్టు పార్టీమీద దుమ్మెత్తిపోస్తున్నారు వీరు.

లేబరుపార్టీ నాయకత్వం వైఖరి

లేబరు, కమ్యూనిస్టు,పార్టీల కలయికను ఈనాయకత్వం ఎందుకింతగా అడ్డగిస్తూంది? అట్లీ, బెవిన్, మొదలైన లేబరు పార్టీ నాయకులకు ఈ కలయిక అంటే సింహస్వప్నం. ఈనాడు బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం 63,000. వీరందరూ చేరిన మరుక్షణంలో, లేబరుపార్టీలో కొత్త చైతన్యం బయలుదేరుతుంది; బ్రిటిష్ ప్రభుత్వంలోని మ్యూనిక్ ముఠాకు ప్రతికూలంగా ఐక్యసంఘటన ఏర్పడుతుంది. రెండో రంగం ఆలస్యం కాడానికి, ఇండియా సమస్య పరిష్కారం కాకుండా ఉండడానికి, ఈముఠాయే కారణం. మిలిటరీ రీత్యానూ, రాజకీయంగానూ, రష్యా చైనాలతో సమన్వయం కుదిరి, ఏకముఖంగా అక్షరాజ్యాలమీద విజృంభించడం జరక్కుండాచేస్తూన్నది ఈముఠాయే. ఈముఠాయొక్క ఆటలను అరికట్టడానికి లేబరుపార్టీ నాయకత్వం ఇంతవరకేమీ చేయలేదు. ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ లేబరుపార్టీలో చేరినట్లయితే, ఈనాయకత్వానికి ఇక రెండే రెండు మార్గాలు మిగిలి వుంటాయి: నాయకత్వానికి వీళ్ళు వదలటమో, లేక ఇంతవరకు అనుసరిస్తున్న విధానం మానుకొని, కార్మికవర్గంతో కలిసి, మ్యూనిక్ ముఠాను ఎదిరించడమో.

లేబరుపార్టీ నాయకత్వానికి ఈరెండూ ఇష్టం లేదు. అందుచేత కొంతమంది బ్రిటిష్ కార్మికులలో సాంప్రదాయసిద్ధంగా వున్న కమ్యూనిస్టు వ్యతిరేక భావాలను ఆధారంగాతీసుకొని, వీటినుంచి తప్పించుకోవాలనుకుంటుంది నాయకత్వం. నీచమైన దుష్ప్రచారంతో లేబరు, కమ్యూనిస్టు, పార్టీల కలయికను అడ్డగిస్తూంది.

కాని, ఈ నాటి బ్రిటిష్‌కార్మిక ప్రజాసామాన్యం యుద్ధానికి పూర్వంనాటిదికాదు. వీరిలో ఎంతో మార్పు వచ్చింది. కమ్యూనిస్టుపార్టీమీద లేబరుపార్టీ నాయకత్వం ఎంతైనా దుమ్మెత్తిపోయవచ్చును—కాని ఆ పప్పంతా ఇప్పటి బ్రిటిష్ కార్మికులవగ్గర ఉడకదు. కమ్యూనిస్టుపార్టీకి కార్మిక ప్రజాసామాన్యానికి ఉన్న సంబంధాన్ని కళ్ళార చూచిన ఏ. జె కమ్మింగ్సు 'న్యూస్‌క్రానికల్' పత్రికలో ఇలా రాశాడు: "కమ్యూనిస్టుపార్టీ జరిపే సభలను నేను చూచాను. ఆసభల్లో కార్మికప్రజలు మంది ఒక అరగంటలో వందలకొలది పౌన్లను వసూలుచేయడం చూచాను. ఇక్కడా, అక్కడా కాదు—దేశమంతటా ఇది జరుగుతూంది. కమ్యూనిస్టుపార్టీలో ఉన్న సజీవశక్తి కిదొకనిదర్శన. ఈ శక్తిని లేబరుపార్టీ కోల్పోయింది; మరచిపోయింది కూడా. ఐక్యత (కమ్యూనిస్టుపార్టీతో) ద్వారా తిరిగి ఈ శక్తిని పొందగలిగిననాడే లేబరుపార్టీకి అభివృద్ధి ఉంటుంది." ఏప్రిల్ 12 వ తేదీని 'న్యూస్ క్రానికల్' పత్రిక కమ్యూనిస్టులను మెచ్చుకుంటూ ఇలారాసింది: "కర్మాగారాల్లో ఉత్పత్తిని హెచ్చించడానికి వీళ్ళు చీమల్లాగ కృషిచేస్తున్నారు రోజురోజుకి వీరి పలుకుబడి బలపడుతూంది.

ఉద్యమఫలితం

లేబరుపార్టీ నాయకులు ఎలాంటి పన్నాగాలు పన్నుతున్నప్పటికీ, ఈ కృషిఫలితంగా లేబరుపార్టీ శాఖలకు కమ్యూనిస్టుపార్టీ శాఖలకు సఖ్యత నానాటికి హెచ్చుతూంది. మొన్న ఈస్టర్ పండుగనాడు స్కాట్లండు గని కార్మికుల సంఘమహాసభ ఒక కమ్యూనిస్టు అధ్యక్షతక్రింద జరిగింది. గ్లాస్గో మొదలైన పరిశ్రమకేంద్రాల్లో మేడేనాడు సమిష్టి ప్రదర్శనాలు జరిగాయి. లేబరుపార్టీ నాయకత్వం వద్దన్నప్పటికీ, లేబరుపార్టీ పార్లమెంటు సభ్యుల్లో ప్రముఖులు, భారతదేశ సమస్యమీద కమ్యూనిస్టుపార్టీ జరిపేసభల్లో పాల్గొంటున్నారు. ఈనాడు బ్రిటిష్ కార్మిక ప్రజాసామాన్యంలో ఇలాంటి వాటికే విలువవుందిగాని, లేబరుపార్టీ నాయకత్వం జరిపే దుష్ప్రచారాలకు దమ్మిడీ విలువలేదు.

బ్రిటన్‌లో లేబరు, కమ్యూనిస్టు పార్టీల ఐక్యతకు అడ్డుతగులుతూన్న ఈ అభివృద్ధి నిరోధక నాయకత్వమే అటు అమెరికాలో కార్మికోద్యమంలో ఐక్యతను సంపాదించడానికి ప్రయత్నిస్తూంది. అమెరికాలో కమ్యూనిస్టు నాయకత్వం కిందనున్న కమిటీ ఆఫ్ ఇండస్ట్రియల్ ఆర్గనైజేషన్ (సి. ఐ. ఓ.) కి, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబరుకి సఖ్యత కుదర్చడానికి ఈ నాయకత్వం కృషిచేసింది. ఈ పరస్పర విభిన్న పోకడలోనే ఇప్పటి బ్రిటిష్ లేబరుపార్టీ నాయకత్వం యొక్క దివాలాకోరు లక్షణం బయటపడుతుంది.

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ, లేబరుపార్టీల కలయిక సమస్య ఒక బ్రిటిష్ కార్మికవర్గానికి సంబంధించిన సమస్యమాత్రమేకాదు, బ్రిటిష్ ప్రజలందరి భవిష్యత్తు ఈసమస్యమీదఆధారపడివుంది. "ఈవినింగుస్టాండర్డు" లాంటి ప్రభుత్వపక్ష పత్రిక ఈ విషయాన్ని గుర్తించి, "దేశంలో ఇప్పుడు అన్నిటినీ మించిన సమస్యగా వుందీసమస్య". అని రాసింది. లేబరు కమ్యూనిస్టు పార్టీల ఐక్యత కుదిరిననాడు, బ్రిటిష్ రాజకీయ రంగంలోని శక్తులన్నీ తారుమారవుతాయనీ, దాని ఫలితంగా బ్రిటన్, ఇండియా దేశాల్లోని పరిస్థితులు పూర్తిగా మారిపోతాయని అందరికీ తెలుసు. బ్రిటిష్ లేబరుపార్టీ, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, కలిసి బ్రిటన్‌లోని శ్రామికవర్గాలన్నిటినీ కూడగట్టుకొని ఉన్నాయి. ఇంత మహత్తరశక్తికూడా, బ్రిటిష్ లేబరుపార్టీ నాయకత్వంయొక్క జోహుకుం విధానంవల్ల నిష్ప్రయోజనంగా పడివుంది. ఐక్యత ఏర్పడిన మరుక్షణంలో ఈ శక్తికి చైతన్యం కలిగి, బ్రిటిష్ ప్రభుత్వంలోని అభివృద్ధినిరోధక శక్తులకు అటకట్టసగలదు. ఇండియాలో కాంగ్రెసు లీగుల ఐక్యతఎలాంటిదో, బ్రిటన్‌లో లేబర్‌పార్టీ కమ్యూనిస్టుపార్టీల ఐక్యత అలాంటిది.

బాలసంఘాల కృషి

తెనాలిలో, ఈనెల 6 వ తేదీని, పోలవరపుపేట బాలసంఘం సమావేశమయింది. కామ్రేడ్ వి. యన్. దాసుగారు అధ్యక్షత వహించారు. "కదనభూమి కేగుదాం" అనే గీతంతో సభ ప్రారంభమయింది. నేటి పరిస్థితుల్లో బాలుర కర్తవ్యాన్ని గురించి అధ్యక్షుడు ఉపన్యసించి, బాలసంఘ నిబంధనలను వివరించారు. ఆనిబంధనల ననుసరిస్తామని బాలురందరూ ప్రతిన చేశారు. 23 గురు సంఘంలో చేరారు. ఒక గాయక దళం కూడా ఏర్పాటు చేశారు. బాలసంఘానికి బి. భుజంగరామయ్య అధ్యక్షుడు, యం. పూర్ణచంద్రరావు కార్యదర్శి

కైకలూరు తాలూకా, దాకరం గ్రామంలో బాల సంఘం ఏర్పడింది. దీనికి అధ్యక్షుడు యలమంచిలి రామబ్రహ్మం; కార్యదర్శి వల్లారుపల్లి రామకృష్ణదాసు.

తూర్పుగోదావరిజిల్లా, రామచంద్రపురంలో బాలుర సభ జరిగి, బాలసంఘం ఏర్పడింది. బంధకవి శేషగిరిరావు అధ్యక్షుడుగాను, వి. బలరామయ్య కార్యదర్శిగను, మరి అయిదుగురు సభ్యులుగను, ఒక కార్యనిర్వాహకవర్గా న్నెన్నుకున్నారు.

దెందులూరు తాలూకా, పోలంకి గ్రామంలో బాలసంఘం ఏర్పడి, అప్పుడే రెండు మూడు సమావేశాలు జరిపింది. ప్రతిసమావేశంలోను ముందటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు ఆచరణలో పెట్టారో తెలుసుకొని, నూతన కార్యక్రమం వేసుకొంటున్నారు.

గుంటూరు తాలూకా పొన్నెకల్లు గ్రామంలో, ఈనెల ఆరవతేదీని నూరుమంది బాలబాలికలతో ఊరేగింపు జరిగింది. "సోవియట్ ప్రజయాగ్ని ప్రజ్వరిల్లెద.టి" అనే గేయాన్ని "స్వతంత్రభారత్, స్వతంత్రభారత్" అనే గేయాన్ని పదిమంది బాలబాలికలు ఏకకంఠంతో పాడుతూంటే, వినేవారికి ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది. బాలబాలికల చదువు, ఆరోగ్యాలను గురించి, దేశాభివృద్ధిని గురించి వినాదాలిచ్చారు.

ఊరేగింపు తరువాత జరిగినసభలో గ్రామబాల సంఘాన్ని స్థాపించారు.

★

కమ్యూనిస్టుపార్టీ సమావేశాలు

భారతకమ్యూనిస్టుపార్టీ, విశాఖజిల్లా జనరల్‌బాడీ సమావేశం ప్రథమగ్రూపు 8,9,10 తేదీలలో జిల్లా ఆఫీసులో, జరిగింది.

అన్ని తాలూకాలనుండి 24 గురు సమావేశానికి హాజరయ్యారు. కార్యదర్శి కామ్రేడ్ జొన్నలగడ్డ రామలింగయ్య ఆర్గనైజేషనల్, పొలిటికల్ రిపోర్టుచదివారు. కామ్రేడ్ వై విజయకుమార్ ట్రేడ్ యూనియన్ రిపోర్టు, కామ్రేడ్ కె. గోవిందరావు కిసాన్ రిపోర్టు, కామ్రేడ్ కె. వెంకటేశ్వర్లు ఆహార కమిటీలు, సాహిత్యం, ఆర్థికరిపోర్టు చదివారు. చర్చలలో కామ్రేడ్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. కాన్ఫరెన్సు అనంతరం బోల్షివిక్ ఆత్మవిమర్శ జరిగింది. నిర్మాణవిషయంలోను, రాజకీయంగాను, వెనుకబడ్డ ఈ జిల్లాలో ఇంకా ఎక్కువమంది హోల్‌టైమర్సు రావాలని కార్యదర్శి సూచనపై, ముగ్గురు హోల్‌టైమర్లు వచ్చారు. బోల్షివిక్‌పోటీలో కోటాలు నిర్ణయించుకొని కామ్రేడ్సు తమ స్థానాలకు తిరిగి వెళ్ళారు.

కొవ్వూరు తాలూకా కమ్యూనిస్టుసభ

ఈనెల ఎనిమిదవ తేదీన తలమంచి గ్రామంలో కొవ్వూరు తాలూకా ప్రథమ కమ్యూనిస్టు జనరల్‌బాడీ మీటింగు జరిగింది. 10 మంది పార్టీ సభ్యులు, 12 మంది సానుభూతిపరులు సభలో పాల్గొన్నారు, కామ్రేడ్ బి. శేషయ్యగారు అధ్యక్షత వహించారు.

జిల్లాకమిటీ కార్యదర్శి ఉండవిల్లి కృష్ణారావుగారు, జిల్లాకమిటీ సభ్యుడు బి. శంకరయ్యగారు, సభకు వచ్చారు. కృష్ణారావుగారు సమావేశ ప్రాముఖ్యాన్ని గురించి మాట్లాడారు తరువాత శంకరయ్యగారు తాలూకా రిపోర్టును చర్చకు ప్రవేశపెట్టారు. చర్చ జరిగిన మీదట అందరూ రిపోర్టు ఆమోదించారు.

ఆగస్టు సంఘటన తొలిరోజులలో అరాజక చర్యలను పూర్తిగా ఆపలేకపోయారు. అయినప్పటికీ ఆదశలోనే పార్టీసభ్యత్వం 4 నుండి 25 వరకు పెరిగింది

దేశాన్నెదుర్కొంటున్న ప్రమాదాన్ని గుర్తించి, లోటుపాట్లను సరిదిద్దుకొని కాంగ్రెసు నాయకుల విడుదలకు జాతీయైక్యతకు పాటుపడాలని రిపోర్టు సూచించింది.

ఇప్పుడు తాలూకాలో పార్టీ సభ్యత్వం 25, సానుభూతి పరులు 100 మంది, రైతుసంఘ సభ్యత్వం 1400, యువజన సంఘం 400, కూలీసంఘం 400, చేనేత పారిశ్రామిక సంఘం 300.

రాజకీయ నిర్మాణ తీర్మానాలను ఆమోదించారు. జస్టిస్‌పార్టీ రైతు సంఘ ధర్మలను ఖండిస్తూ ఒక తీర్మానం జరిగింది,

సాయంత్రం ఊరేగింపు బహిరంగసభలు జరిగాయి

మరునాడు జనరల్‌బాడీ తిరిగి సమావేశమయింది. తాలూకాలోని పరిస్థితులను గురించి సభ్యులు రిపోర్టులిచ్చారు. తరువాత కృష్ణారావు పార్టీసభ్యుల విధులను గురించి మాట్లాడారు కోటాలు తీసుకొన్న తరువాత సభ ముగిసింది

ఏలూరుతాలూకా పార్టీ కమిటీ సాధారణ సమావేశం

ఈనెల 6 వ తేదీని, ఏలూరు పార్టీ కమిటీ ఆఫీసులో, కామ్రేడ్ అన్నె వెంకటేశ్వర్రావు అధ్యక్షత క్రింద, ఏలూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సాధారణ సమావేశం జరిగింది సమావేశం 7 వ తేదీవరకు జరిగింది. సభ్యులు, క్యాండిడేట్లు, కలిసి 56 గురు పాల్గొన్నారు. 1938 మంది తాలూకాలో వివిధరంగాల్లో జరిగిన పనిని పర్యాలోచించారు. పార్టీ చేసిన పొరపాట్లను, సాధించిన విజయాలను, ఇకముందు చేయవలసిన పనులను, చర్చించుటలో సభ్యులందరు ఎంతో ఉత్సాహం చూపారు, బోల్షివిక్ దీక్షతో కోటాలను తీసుకున్నారు.

★

పార్టీకి పెండ్లికట్నాలు

కట్లపెనుమద్రు గ్రామంలో, ధాసరి నాగేశ్వర్రావు, కోటేశ్వరమ్మల వివాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి వరుడు యాభైరూపాయలు. అతని అన్న 25 రూపాయలు, వధువు తండ్రి పదిరూపాయలు విరాళమిచ్చారు.

7 వ తేదీన జరిగిన మరో వివాహంలో వరుని తండ్రి చలసాని రత్తయ్యగారు పార్టీకి 25 రూపాయలు; వధువు తండ్రి కోనేరు సూర్యనారాయణగారు రాయల సీమ కరువు నివారణకు పదిరూపాయిలిచ్చారు.

●

ప్రజాశక్తి చదువరుల సమావేశాలు

పొన్నపాడులో ప్రజాశక్తి చదువరుల సంఘాలు మూడు ఏర్పాటయాయి. వీటిలో ఒకటి మహిళాసంఘం, ఒక్కొక్కసంఘంలో పదిమందికి తక్కువలేరు. ప్రతివారం వీరు సమావేశమయి ప్రజాశక్తిని చర్చిస్తుంటారు.

వినుకొండలో ఇలాంటి సంఘం ఏర్పడి పని చేస్తూంది. ఈనెల నాలుగవతేదీని జరిగినసభలో, ప్రజాశక్తికికొన్ని సూచనలీయబడ్డాయి

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet Bezwada

END OF ISSUE